
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



తూర్పుగోదావరి

జిల్లా వార్తలు

సోమవారం 26 ఆగస్టు 2024 | 5



రాజమహేంద్రవరం ఇస్కాన్ మందిరంలో గరుడ వాహనంపై ఊరేగుతున్న రాధాకృష్ణులు

కొవ్వూరు పురుషోత్తమ శ్రీరామమందిరంలో చిన్నారుల వేషధారణ

డెంగీ కేసులు 28.. మలేరియా కేసు ఒకటి



జ్వరాలు పెరిగిన మాట వాస్తవమే : డీఎంహెచ్‌వో

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 25 : జిల్లావ్యాప్తంగా జ్వరాలు పెరిగిన మాట వాస్తవమే అని డీఎంహెచ్‌వో డాక్టర్ కె.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.ఈ మేరకు ఆదివారం 'ఆంధ్రజ్యోతి'లో జ్వరమొచ్చింది శీర్షికన ప్రచురితమైన కథనంపై ఆయన స్పందించారు. రాజమహేంద్రవరంసిటీ, రూరల్, గోకవరం, రాజానగరం, అనపర్తి మండలాలతో పాటు కొవ్వూరు, గోపాలపురం మండలాలు, ఇతర మండలాల్లోనూ జ్వరపీడితులు ఉన్నారన్నారు. అన్ని జ్వరకేసులకు మలేరియా, డెంగీ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. దోమల పెరుగుదల నిరోధించే కార్యక్రమాల్లో భాగంగా ఫాగింగ్, యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించడం జరుగుతున్నదన్నారు. జిల్లాలో ఇప్పటి వరకూ 1,65,432 మందికి మలేరియా పరీక్షలు చేయగా కొవ్వూరు డివిజన్ తాళ్లపూడి మండలం అన్నదేవరపేట పీహెచ్‌సీలో ఒక కేసు నమోదైందని తెలిపారు. 1,178 మంది డెంగీ అనుమానితులను పరీక్షించగా 28 కేసులు నమోదయ్యాయన్నారు. వీటిలో రాజమహేంద్రవరం డివిజన్‌లో 13, కొవ్వూరు డివిజన్‌లో 15 కేసులు నమోదయ్యాయని తెలిపారు. నమోదైన అన్ని కేసులకు నివారణ, నియంత్రణ చర్యలు తీసుకుంటున్నామని డాక్టర్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

స్వాగతం కృష్ణా..శరణాగతం కృష్ణా..



స్వాగతం కృష్ణా.. శరణాగతం కృష్ణా.. అంటూ భక్తజనం కన్నయ్యను కొలుస్తున్నారు.. మా ఇంటికి రావయ్యా కృష్ణయ్యా అంటూ వేడుకుంటున్నారు.. కృష్ణాష్టమి అంటే పిల్లల నుంచి పెద్దల వరకూ అందరికీ సందడే. అటువంటి పండుగ వచ్చేసింది.. ఆనందం తెచ్చేసింది. సోమవారం కృష్ణాష్టమి సందర్భంగా జిల్లావ్యాప్తంగా సందడి నెలకొంది.. ప్రతి ఇంటా చిన్నారులను కృష్ణుడు.. గోపికలుగా అలంకరించుకుని తల్లిదండ్రులు మురిసిపోతున్నారు. ధవళేశ్వరం, దివాన్‌చెరువు, నిడదవోలు, కొవ్వూరు తదితర ప్రాంతాల్లోని కృష్ణుడి ఆలయాల్లోనూ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.. రాజమహేంద్రవరం ఇస్కాన్ మందిరంలో గత వారం రోజులుగా కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా చేస్తున్నారు. ఆదివారం రాధాకృష్ణుల వాహన సేవ, బాలల కూచిపూడి నృత్యాలు, స్వామి పవళింపు సేవ జరిగాయి. ఆర్యాపురం శ్రీకృష్ణ చైతన్య మిషన్ ఆశ్రమం, శ్రీ గౌరంగ రాధాకృష్ణ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శ్రీల త్రిదండి స్వామి భక్తి వైభవ పూరీ గోస్వామి మహరాజ్ ఆశీస్సులతో ఘనంగా జరుగుతున్నాయి. - రాజమహేంద్రవరం కల్చరల్



లఖ్‌పతి దీదీ సన్మానపత్రం అందజేస్తున్న కలెక్టర్ ప్రశాంతి, ఎమ్మెల్యే నల్లమిల్లి

డ్వాక్రా మహిళలకు సన్మానం

రాజమహేంద్రవరం రూరల్, ఆగస్టు 25 : డ్వాక్రా మహిళలకు సుస్థిరమైన జీవనోపాధి కల్పించి.. ఏడాదికి రూ.లక్షపైన మిగులు ఆదాయం కల్పించాలనే ఉద్దేశంతో దీన్ దయాళ్ అంత్యోదయ యోజన పీఎం లఖ్‌పతి దీదీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. కలెక్టరేట్‌లో ఆదివారం జరిగిన అంత్యోదయ యోజన పీఎం లఖ్‌పతిదీదీ కార్యక్రమానికి కలెక్టర్ ప్రశాంతి,అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ప్రధాని మోదీ మహారాష్ట్రలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారని చెప్పారు. లఖ్‌పతి దీదీ కార్యక్రమంలో 517 డ్వాక్రా సంఘాల్లోని మహిళలకు బ్యాంకు రుణాల కింద రూ.57.15 కోట్లు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.లఖ్‌పతిదీదీ సన్మాన్ కార్యక్రమంజిల్లాలో 100 రోజుల ప్రణాళిక కింద 3,330 గ్రూపుల లక్ష్యం కాగా 4475 (134 శాతం) గ్రూపులను గుర్తించినట్టు తెలిపారు. కనీసం ఎస్‌హెచ్‌జీ సంఘం పెట్టుబడి నిధి కింద రెండేళ్లు నిండిన వారు అర్హులని పీడీ మూర్తి తెలిపారు. కడియంలో 31, రాజమహేంద్రవరం రూరల్ 23, నిడదవోలు 27, ఉండ్రాజవరం 24, పెరవలి 29, కోరుకొండ 27, సీతానగరం 26, రాజానగరం 29, కొవ్వూరు 23, తాళ్ళపూడి 22, చాగల్లు 25, రంగంపేట 31, బిక్కవోలు 32, అనపర్తి 31, దేవరపల్లి 35, నల్లజర్ల 33 , గోపాలపురం 33, గోకవరం 36 మందికి సన్మాన్ ధ్రువపత్రాలు అందించారు.

నిర్మాణంలో ఉన్న పెట్రోల్ బంక్



కార్పొరేషన్‌కూ.. పెట్రోల్ బంకు

- ఐవోసీ సహకారంతో నిర్మాణం
- ఆదాయం పెంచే దిశగా చర్యలు
- ఈ నెల 31న ప్రారంభించేందుకు సన్నాహాలు

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 25 : చారిత్రాత్మక రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు ఆదాయం పెంచే దిశగా అధికార యంత్రాంగం అడుగులు వేస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సంపదను సృష్టించి ఆదాయం పెంచేయోచనలో యంత్రాంగం కదులుతుంది.దీనిలో భాగంగా కార్పొరేషన్‌కు నెలకు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలపైబడి ఆదాయం సమకూర్చేందుకు కమిషనర్ కేతన్ గార్గ్ అడుగులు వేస్తున్నారు. ఇప్పటి వరకు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు, రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మూడు పెట్రోల్ బంకులను ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు విజయపథంలో నడిపిస్తున్నారు. ఇదే మార్గంలో రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ పయనిస్తోంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ ఈ బంకును ఏర్పాటు చేస్తుంది. రాజమహేంద్రవరం క్వారీసెంటర్ రైతు బజార్ సమీపంలో 48 సెంట్ల కార్పొరేషన్ స్థలంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా బంకు నిర్మాణం చేస్తున్నారు.ఈ మేరకు ఆ కంపెనీ రూ.2 కోట్ల వరకూ పెట్టుబడి పెడుతోంది. ఇప్పటికే నిర్మాణం వేగంగా సాగుతుంది. ఎయిర్‌పోర్టు రోడ్డు నుంచి రాజమహేంద్రవరం వచ్చే మార్గంలో నగరంలో ప్రవేశించాక ప్రధాన కూడలిగా ఉన్న క్వారీసెంటర్‌లో ఈ బంకు నిర్మితమవుతుంది. ఈ బంకు నిర్మాణం పూర్తి చేశాక కార్పొరేషన్‌కు అప్పగిస్తారు. అనంతరం వ్యవహారాలన్నీ కార్పొరేషన్ చూసుకోవాల్సి ఉంటుంది. ఇందులో ఐదు మీటర్ పంపు స్టాండ్స్,4 ఆర్గానిక్ డీజిల్ స్టాండ్స్‌తో పాటు ఎలక్ట్రికల్ రీచార్జ్ బంకు నిర్మిస్తున్నారు.

నెలకు రూ. 18 లక్షల బిల్లు..

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు ఉన్నతాధికారులు మొదలుకొని అన్నివిభాగాల హెచ్‌వోడీలకు కార్లు ఉన్నాయి. అవన్నీ నగరపాలక సంస్థ వాహనాలే. వాటితో పాటు ప్రతిరోజు చెత్త తరలిచేందుకు టిప్పర్లు, వ్యా న్లు, వాటర్ ట్యాంకర్లు, ట్రాక్టర్లు ఇలా అన్ని విభాగాలకు ఉన్న వా హనాల ఆయిల్‌కు నెలకు రూ.18 లక్షల వరకూ ఖర్చవుతుంది.ప్రతి నెల బయట పెట్రోల్ బంకులకు నగర పాలక సంస్థ ఈ బిల్లులను చెల్లిస్తుంది.ఇప్పుడు కార్పొరేషన్ బంక్ పెడుతుండడంతో బిల్లు అం తా ఈ బంకుకే వెళుతోంది. అంతే కాకుండా రద్దీ ప్రాంతం కావడంతో ఈ బంకులో పెద్ద ఎత్తున వ్యాపారం జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే సెంట్రల్ జైలు, పోలీస్ శాఖల పెట్రోల్ బంకులకు రాజమహేంద్రవరంలో మంచి పేరుతె చ్చుకున్నాయి. కార్పొరేషన్ పెట్రోల్ బంకు అంటే క్వాలిటీ ఖచ్చితంగా ఉంటుందనే నమ్మకం వాహనదారుల్లో ఉంటుంది.

నా తొలి ప్రాజెక్టు ఇది..



ఐవోసీఎల్ సహకారంతో క్వారీసెంటర్‌లో అర ఎకరంలో ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకు నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. నేను అను కున్న ప్రాజెక్టుల్లో మొదటి ప్రాజెక్టు పెట్రోల్ బంకు.. దీని ద్వారా నగరపాలక సంస్థకు ఆదాయం వస్తుంది. ఈ బంకును ఈనెల 31న ప్రారంభించేందుకు పనులు వేగంగా సాగిస్తున్నాం. ఇందులో ఐవోసీఎల్ నిబంధనల ప్రకారం అర్హులైన 11 మందికి ఉద్యోగాలిస్తాం.

- కేతన్ గార్గ్ , కమిషనర్



గతంలో రాజమహేంద్రవరంలో ఒక ఫైనాన్స్ కంపెనీలో బైక్‌ను తీసుకున్న వ్యక్తి కొంత కాలం ఆ బైక్ వినియోగించి అదే ఫైనాన్స్ కంపెనీకి తిరిగిచ్చేశాడు. మరొక కొత్త బైక్‌ను అతను కొనుగోలు చేశాడు. అయితే అతను చేసిన పొరపాటు ఏమిటంటే ఫైనాన్స్ కంపెనీకి ఇచ్చిన బైక్ రికార్డు ట్రాన్స్‌ఫర్ విషయంలో ఆ నిర్వాహకుల మాటవిని నిర్లక్ష్యం వహించాడు. కట్ చేస్తే రెండు నెలల తర్వాత ఆ బైక్‌ను వేరొక జిల్లాకు చెందిన వాళ్లు కొనుగోలు చేసుకుని యాక్సిడెంట్ చేశారు. ఆ ప్రమాదంలో ఒకరి కాలువిరిగింది. బైక్ ఆపకుండా పరారవ్వడంతో.. బైక్ నెంబర్ ఆధారంగా అసలు సంబంధంలేని మొదటి యజమానిపై కేసు నమోదైంది. ఈ కేసులో ఫైనాన్స్ కంపెనీ వాళ్లు జారుకోగా మొదటి యజమాని కోర్టు చుట్టూ తిరుగుతున్నాడు. ఇది ఉదాహరణ మాత్రమే ఇలాంటి మతలబులు చాలానే ఉన్నాయి.

ఆన్‌లైన్‌లో రూ.10 వేలకే బైక్ అంటూ పోస్టులు చూస్తుంటారు.. బైక్ కొత్తగా ఉండడంతో ఆశపడతారు.. తీరా ఆ బైక్ కొనుగోలుకు వెళితే ముందు సొమ్ములు ఫోన్ పే చేయమంటాడు.. సొమ్ములు వెళ్లాయా ఆ నెంబర్ ఇక పనిచేయదు.. అంతటితో సరి.. అంతే కాదండోయ్.. ఆన్‌లైన్‌లో పెట్టే బైక్ ఒకటి.. అమ్మే బైక్ మరొకటి.. ఎవరైనా ఆశపడి ఆన్‌లైన్ కొనుగోలు చేశారా ఇక అంతే.. చాసిస్ నెంబర్లు మార్చి దొంగతనం చేసిన వాహనాలు అంటగట్టేస్తున్నారు.. ఇటువంటి మోసాలు కోకొల్లలు.. అందుకే పాత బైక్ కొంటున్నారా! తస్మాత్ జాగ్రత్త..?

చూసుకుని కొనకపోతే ముప్పే

- మహానగరంలో మాయగాళ్లు
- బైక్‌ల అమ్మకాల్లో బోలెడు మోసాలు
- చాసిస్ నెంబర్లు మార్చేస్తున్న వైనం
- పట్టుకోలేని రవాణా శాఖాధికారులు
- సీబుక్‌లు మార్చకుండా అమ్మకాలు
- బుక్కయిపోతున్న అసలు యజమాని
- ఆన్‌లైన్ చలానా.. కేసులూ వారికే
- నగరంలో వందలాది షోరూమ్‌లు
- ప్రతి రోజూ వందలాది బైక్‌ల అమ్మకాలు
- మోసపోతున్న జనం
- అయినా పట్టించుకోని అధికారగణం

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 25 : బైక్ అనేది ప్రస్తుతం నిత్యావసరం.. ఇంట్లో ఒక బైక్.. ఒక స్కూటర్ ఉంటేనే పనవుతుంది. లేదంటే ఇబ్బందే. దీంతో ప్రతి ఒక్కరూ సెకండ్ హ్యాండ్ బైక్‌ల కొనుగోలుపై ఆసక్తి కనబరుస్తున్నారు.. ఎందుకంటే కొత్త బైక్ కొనాలంటే రూ.లక్షపైనే ఖర్చవుతుంది. అదే సెకండ్ హ్యాండ్ బైక్ అయితే రూ. 50 వేల లోపే తేలిపోతుంది. దీంతో చాలా మంది సెకండ్ హ్యాండ్ బైక్‌ల కొనుగోలుపై ఆసక్తి కనబరుస్తున్నారు.ప్రతి రోజూ రాజమహేంద్రవరంలో వేలా ది బైక్‌లు అమ్మకాలు జరుగుతాయంటే అతిశయోక్తి కాదేమో. మీరూ సెకండ్ హ్యాండ్ బైక్ కొనాలనుకుంటున్నారా తస్మాత్ జాగ్రత్త.. ఏమైనా జరగొచ్చు..?

నగరంలో వందలాది షోరూమ్‌లు..

రాజమహేంద్రవరంలో సెకండ్ హ్యాండ్ కార్లు, బైక్‌ల వాహన షోరూమ్‌లు వందలాదిగా ఉంటాయి. మార్కెట్‌లోకి వచ్చిన కొత్త బైక్ రెండు రోజుల్లోనే సెకండ్ హ్యాండ్ షోరూమ్‌లలో దర్శనమిస్తోంది.ఈ షోరూమ్ లలో దొరకని బైక్ అంటూ ఏమీ ఉండదు. ఏ రకం కావాలన్నా ఎంత పాతదైనా ఇట్టే దొరికేస్తుంది. ఈ షోరూమ్‌లకు వెళితే ఏ బైక్ కావాలని అడగరు. ఎంత ధరలో బైక్ కావాలని మాత్రమే అడుగుతారు. రూ.10 వేలలోపు కావాలంటే రికార్డులు లేని బైక్‌లు చూపిస్తా రు. రికార్డు అంతా సక్రమంగా ఉన్న బైక్ తీసుకుంటే ఆ బైక్ పార్టులు మార్చేసి విక్రయిస్తుంటారు. ఇదంతా పెద్ద మాయాజాలం. అయినా రవాణా శాఖాధికారులు.. పోలీ సులు అటు వైపు కన్నెత్తి చూడరు. వాణిజ్య పన్నుల శాఖ అధికారులు పట్టించుకోరు. దీంతో ఆ వ్యాపారం మూడు మోసాలు.. ఆరు దొంగబైక్‌లగా సాగిపోతోంది. ఇకనైనా అధికారులు రాజమహేంద్రవరంలో సెకండ్ హ్యాండ్ బైక్‌ల మార్కెట్‌పై ఒక కన్నేసి ఉంచాలి.

బైక్ కొనుగోలులో అశ్రద్ధ వద్దు

సెకండ్ హ్యాండ్ బైక్‌లు, స్కూటీలను కొనుగోలు చేసే వారు ప్రస్తుతం ఇబ్బందుల్లో పడుతున్నారు. ఉభ య తెలుగు రాష్ట్రాలకు చెందిన బైక్‌లు కొన్ని ఫైనాన్స్ కంపెనీలకు వస్తున్నాయి. ఆయా కంపెనీలకు వెళ్లి బైక్‌లను కొనుగోలు చేసుకునేటప్పుడు వాటి ట్రాక్ రికార్డు పరిశీలించకుండా కొనుగోలు చేసుకుంటే నష్టపోయేది వినియోగాదారుడే. ఆన్‌లైన్ చలానా ఎలా ఉంది.. గతంలో ఆ బైక్ వాడిన వ్యక్తి నుంచి సదరు ఫైనాన్స్ కంపెనీకి సీ బుక్‌ట్రాన్స్‌ఫర్ అయ్యిందా..లేదా? బైక్, స్కూటీలు యాక్సిడెంట్ లోనివా,లేక కండిషన్‌తో ఉన్నాయా.. ఆ బైక్‌పై కేసు ఏమైనా ఉందా లేదా అనేది తెలుసుకోవడం ప్రధానం. ఇదంతా కాదు సీబుక్ ట్రాన్స్‌ఫర్ అయితేనే బైక్ కొనుగోలు చేసుకోవడం మంచిది. ఏ మాత్రం అశ్రద్ధ చేశామా మన మెడకూ చుట్టుకునే ప్రమాదం ఉంది.

సీ బుక్ మార్చుకోలేదు.. చిక్కుల్లో పడ్డా..



నగరంలో ఒక ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీకి నా బైక్‌ను 2020లో అమ్మేశా. ఆ బైక్ సీబుక్ ట్రాన్స్‌ఫర్ పెద్ద సమస్య కాదని ఫైనాన్స్ కంపెనీ నిర్వాహకులు రికార్డు తీసుకుని నన్ను పంపించివేశారు. ఏడాది గడిచాక పార్వతీపురం నుంచి పోలీసులు వచ్చి నా బైక్‌తో ఒక వ్యక్తిని గుద్దేశారని స్టేషన్‌కు రావాలని చెప్పారు. నాకేం అర్థం కాలేదు. పార్వతీపురంలో నేను యాక్సి డెంట్ చేయడమేంటో అర్థం కాలేదు. అక్కడకు వెళ్లాక నేను అమ్మేసిన బైక్‌తో ఎవరో గుద్దేశారని తెలిసింది. ఆ బైక్‌కు నాకు సంబంధం లేదని చెప్పినా పోలీసులు వినలేదు. సంబంధంలేని కేసులో ఇరుక్కుని కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చింది.

- జె.అరుణ్‌కుమార్, రాజమహేంద్రవరం

అన్ని పక్కాగా చూసుకోవాలి..



ప్రజలు పాత వాహనాలు కొనుగోలు చేసేటప్పుడు అన్ని పక్కాగా చూసుకోవాలి.చాసిస్ నెంబర్ల సమస్య ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వాహనాల్లో ఉంటుంది. ఇతర రాష్ట్రాల వాహనాలకు మనం రిజిస్ట్రేషన్ చేసేది ఉండదు. ఎన్‌వోసీ తీసుకుని బదిలీ చేసుకుంటారు. ఇదంతా ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది. సెకండ్ హ్యాండ్ వాహనాలు కొనుగోలు చేసేటప్పుడు దానికి సంబంధించిన టెక్నీషియన్ ,అన్ని తెలిసిన మెకానిక్‌లను తీసుకుని వెళితే ఇబ్బంది ఉండదు. ఆన్‌లైన్ యాప్‌లలో చూసి నమ్మకూడదు. పాత వాహనాలు కొనుగోలు చేసేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. లేదంటే తెలిసి తెలిసి ప్రమాదంలో పడినట్టే.

- కేఎస్ఎంవీ కృష్ణారావు, జిల్లా రవాణా అధికారి

ఆన్‌లైన్‌లో మెరిపించి.. ముంచేసి..

ఇటీవల కాలంలో అన్ని వస్తువులు ఆన్‌లైన్‌లోనే కొనుగోలు చేయడం పరిపాటిగా మారింది. గతంలో బయట మార్కెట్‌లో దొరకని వాటిని మాత్రమే ఆన్‌లైన్ యాప్‌లో బుక్ చేసుకుని కొనుగోలు చేసుకునేవారు కానీ ఇప్పుడు అన్ని ఆన్‌లైన్‌లోనే కొనుగోళ్లు చేస్తున్నారు. సరిగ్గా ఇప్పుడు కార్లు, బైక్‌లు, స్కూటీలు, వంటివి కూడా ఆన్‌లైన్‌లో చూసుకుని కొనుగోలుకు ఆన్‌లైన్‌లోనే చాటింగ్ మెస్సెజ్‌తో బేరాలు ఆడుతున్నారు.వాస్తవానికి వాటిని స్వయంగా చూశాక మాత్రమే టెస్ట్‌డ్రైవ్ చేసి బేరాలు ఆడాలి కాని ఇక్కడ కొనుగోలు చేసే వారి ఆసక్తిని బట్టి ఆన్‌లైన్ యాప్‌లో రూ.లక్ష విలువ చేసే బైక్, స్కూటీలను కేవలం రూ.20 వేలకు పెట్టడం, కార్లను సైతం రూ.40 వేల నుంచి రూ.80 వేల మధ్యలో మంచి రంగుతో మెరిసిపోతున్నవాటి ఫొటోలను పోస్టు చేయడంతో వెనకముందు చూడకుండా ఆసక్తి కనబరుస్తున్నారు. తక్కువ ధరకు వస్తుందని ఫోన్ చేశామా మీకు కావాలంటే అడ్వాన్సు పేచేయాలని.. లేకుండా మీరు రానవసరంలేదు. ట్రాన్స్‌పోర్టు చార్జీలతో పాటు తమకు అమౌంట్ ఫోన్‌పే చేస్తే పంపించేస్తామని నమ్మబలికి వేలాది రూపాయాలు నొక్కేస్తున్నారు. ఇటువంటి సంఘటనలు అనునిత్యం జరుగుతూనే ఉన్నాయి. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆన్‌లైన్ యాప్‌లలో కొన్ని ఉపయోగపడేవి ఉన్నాయి. కొన్ని నష్టం కలిగించేవి ఉన్నాయి.ప్రతిదానిని నిశితంగా పరిశీలించాకే నిర్ణయం తీసుకోవాలి. లేదంటే డబ్బులు పోయిన తరు వాత గగ్గోలు పెట్టినా ఉపయోగం ఉండదు .



చాసిస్ నెంబర్లు మార్చేస్తున్నారు..

బైక్‌లు,స్కూటీలు,కార్లకు అతిముఖ్యమైనది చాసిస్ నెంబరు. బండి నెంబరు ప్లేట్లు ఎన్ని మార్చినా గతంలో చాసిస్ నెంబర్ల ఆధారంగానే ఆ బండి సమాచారాన్ని ఆర్‌టీవో శాఖ తెలిపేది. కానీ ఇటీవల చాలా ఘోరాలు జరుగుతున్నాయి.బైక్‌లు, స్కూటీలు,కార్లు చాసిస్ నెంబర్లు మార్చేసే ముఠాలు వచ్చేశాయి.ఈ ముఠాలు చాలా సునాయాశంగా చాసిస్ నెంబర్లు మార్చేస్తున్నాయి. అంటే దొంగబైక్‌లను తీసుకువచ్చి వినియోగంలో లేని పాత బైక్‌లు, కార్లు చాసిస్ నెంబర్లు వేసి.. నెంబరు ప్లేట్లు మా ర్చేసి చలామణి చేస్తున్నారు. ఈ తరహా వ్యాపారం జరుగుతుంది.ఈ వాహనాలను గుర్తుపట్టడం అధికారుల వల్ల కూడా కాదు. ఇతర రాష్ట్రాల్లో దొంగలు కొట్టేసిన కార్లను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువచ్చి వాటి చాసిస్ నెంబరు..ఇక్కడ రిజిస్ట్రేషన్ నెంబర్లు తగి లించి అమ్మేయడం చేస్తున్నారు. ఈ విషయంలో వాహనదారులు అప్రమత్తంగా లేకపోతే నష్టపోవడంతో కేసు లు ఎదుర్కొనాల్సి వస్తోంది.

చిన్నమ్మ.. పెద్ద మనసు



చిన్నమ్మ పెద్ద మనసు చాటుకుంది.. ఒక మహిళను కాపాడింది.. రాజానగరం గైట్ కళాశాల వద్ద ఆదివారం ఉదయం ఒక మహిళ రోడ్డు ప్రమాదానికి గురైంది.. చుట్టూ జనం చేరారు. ఆ సమయంలో అటుగా వెళుతున్న రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి (చిన్నమ్మ) ఆమెను పరిశీలించారు. వెంటనే కాన్వాయ్ ఆపి దిగి పరుగున బాధితురాలి వద్దకు వెళ్లారు.. కంగారుపడకమ్మా అంటూ ధైర్యం చెప్పారు.. ఒక ప్రైవేట్ వాహనంలో దగ్గరలో ఉన్న జీఎస్ఎల్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య సేవలందించాలని ఫోన్ చేసి వైద్యులను ఆదేశించారు. ఆమె బాగానే ఉందని కాసేపటికి వైద్యులు తెలియజేయడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఆమె వెంట రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఉన్నారు. - మెయిన్‌లో

గంజాయిపై కూటమి యుద్ధం

జిల్లాల వారీగా ప్రత్యేక టీమ్‌ల ఏర్పాటు

7



పెండ్యాల రైతు సేవాకేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న జేసీ చినరాముడు

11 నుంచి ఇసుక సరఫరా : జేసీ

నిడదవోలు, ఆగస్టు 25 : ఉచిత ఇసుక రవాణాకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని జేసీ ఎస్.చినరాముడు తెలిపారు. నిడదవోలు మండలం పెండ్యాల, పందలపర్రు ఇసుక ర్యాంపులకు సంబంధించి స్లాట్ల కేటాయింపు ప్రక్రియను ఆదివారం రైతు సేవా కేంద్రం వద్ద పరిశీలించి మాట్లాడారు. పారదర్శకంగా స్లాట్ నమోదు చేసి ఇసుక పాలసీ విధానం సజావుగా సాగేలా చూడాలన్నారు. జిల్లాలో రవాణా శాఖ అధికారులు గుర్తించిన 134 రిజిస్ట్రేషన్ వాహనాల ద్వారా ఇసుక సరఫరా చేస్తామన్నారు. ప్రతిరోజు పెండ్యాల ర్యాంపునకు 150 వాహనాలు, పందలపర్రు ర్యాంపులో 125 వాహనాలకు స్లాట్లు ఎలాట్ చేయడం జరుగుతుందన్నారు.క్షేత్రస్థాయిలో వ్యక్తిగతంగా పరిశీలించిన ట్రక్‌సీట్ వివరాలతో క్రాస్ చెక్ చేయడం జరుగుతుందన్నారు. సెప్టెంబరు 11వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను అనుసరించి ఇసుక పంపిణీ విధానం ఉంటుందన్నారు. అక్టోబరు 15 తరువాత మరిన్ని ఇసుక పాయింట్లను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడం జరగుతుందన్నారు. ఆయన వెంట కొవ్వూరు ఇన్‌చార్జ్ ఆర్‌డీవో ఆర్.కృష్ణ నాయక్, తహశీల్దార్ బి.నాగరాజు నాయక్ తదితరులు ఉన్నారు.

నేడు పీజీఆర్ఎస్ రద్దు : కలెక్టర్

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 25 : కలెక్టరేట్‌లో సోమవారం ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం నిర్వహించడంలేదని కలెక్టర్ పి . ప్రశాంతి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సెలవు దినం కావడంతో సోమవారం నిలిపివేశామన్నారు. జిల్లా,డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లోనూ జరగదన్నారు.ప్రజలందరు ఈ విషయాన్ని గమనించాలన్నారు. అర్జీలు చేసుకునేందుకు సోమవారం కార్యాలయానికి రావొద్దని సూచించారు.

కాపాడమ్మా.. కోటసత్తెమ్మ



నిడదవోలు, ఆగస్టు 25 : నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం కోట సత్తెమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలా డింది. ఎక్కడెక్కడి నుంచో భక్తులు తరలి వచ్చి అమ్మవారికి పూజలు చేశారు. అమ్మ వారికి ఉదయం సుప్రభాత సేవతో ప్రారం భమై ధూపహారతి,నిత్యార్చన, లలితా పారాయణం, సహస్రనామ కుంకుమ పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవారికి క్షీర నివేదన,మహా నివేదన చేశారు.ప్రత్యేక పూల అలంకరణలో ఉన్న అమ్మవారిని భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం అమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో పలు జిల్లాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కళకళ లాడింది.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఆదివారం అమ్మవారికి మొత్తం రూ.75,567 ఆదాయం లభించినట్టు ఆలయ సహాయ కమిషనర్ వి.హరి సూర్య ప్రకా ష్, ఛైర్మన్ దేవులపల్లి రవి శంకర్ తెలిపారు.



గంజాయిపై కూటమి యుద్ధమే

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

2019కి ముందు టీడీపీ ప్రభుత్వం గంజాయిపై యుద్ధమే చేసింది. సాగును నిర్మూలించడమే కాకుండా గిరిజన యువత అటువైపు మళ్లకుండా ప్రత్యామ్నా య ఉపాధి చూపింది. నిరంతర నిఘాతో స్మగ్లర్ల ఆట కట్టించింది. అయితే 2019లో వైసీపీ అధికార పగ్గాలు చేపట్టడంతో మళ్లీ గంజాయి మొక్కలు ఏపుగా పెరిగాయి. గత ఐదేళ్లలో గంజాయి సాగు, రవాణా, వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. గంజాయి పొగ పల్లెల వరకూ పాకేసింది. యువత జీవితాల నూ నాశనం చేస్తోంది. వైసీపీ పాలకుల అండతో తూర్పు అరణ్యం గంజాయి హబ్‌గా మారిపోయింది. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గంజాయిపై మళ్లీ పోరు ప్రకటించింది. గంజాయిని ఎట్టి పరిస్థితు ల్లోనూ అరికడతామని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇప్ప టికే చెప్పారు. గంజాయి విషయంలో ఎవరినీ ఉపేక్షించేదిలేదని హోంమంత్రి అనిత గట్టిగానే హెచ్చరించారు. మరో మంత్రి సుభాష్ కూడా సమాచారం ఇస్తే రూ.5 వేలు బహుమతి ఇస్తామని ప్రకటించారు. ఇప్పుడు కూటమి ముందున్న పెను సవాళ్లలో గంజాయి నిర్మూలన అధిక ప్రాధాన్యం కలిగిన అంశం. ఈ నేపథ్యంలో యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్‌కి అవసరమైన సంపత్తిని సమ కూర్చి, సమర్థవంతమైన అధికారిని అధిపతిగా నియమించి రంగంలోకి దిగడా నికి కూటమి పాలకులు సిద్ధం కావడంపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

ముగ్గురు అమాయక గిరిజన మహిళలు గంజాయితో రాజమహేంద్రవరం సెబ్ పోలీసులకు పట్టుబడ్డారు. కనీసం వారి కాళ్లకు చెప్పులు కూడా లేవు. ఆ గంజాయిని విజయవాడలో అప్పగిస్తే రూ.2వేలు చొప్పున ఇవ్వడానికి ఒప్పందం కుదిరింది. ఇలా గంజాయి దందాలో అమాయక గిరిజనం జీవితాలు చిత్తవుతు న్నాయి. బహిరంగ మార్కెట్‌లోకి వచ్చేసరికి యువత జీవితాలు నాశనమవు తున్నాయి. రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో గంజాయి కేసుల్లో రిమాండు/ శిక్షపడిన ఖైదీలు సుమారు 600 మంది వరకూ ఉన్నారు. గిరిజనుల కోసం ఉన్న కమిషన్లు, వ్యవస్థలు ఎందుకు పట్టించుకోవడం లేదో తెలియని పరిస్థితి నెలకొంది. అయితే కూటమి ప్రభుత్వం మాత్రం గంజాయిపై దృష్టి పెట్టింది. యుద్ధం ప్రకటించింది. ఈ మేరకు ప్రత్యేక శాఖను ఏర్పాటు చేస్తోంది.

- 'ఆకే' అధిపతిగా ఏఎన్‌టీఎఫ్ రంగంలోకి
- ప్రతి జిల్లాలోనూ ప్రత్యేక టీం ఏర్పాటు
- మత్తులో యువత జీవితాలు చిత్తు
- పల్లెల్లోనూ గప్పు గుప్పు
- గిరిజన యువతకు ఉపాధి కొరత..
- గంజాయి సాగు.. సరఫరా బాట
- టీడీపీ హయాంలో ప్రత్యామ్నాయంపై చొరవ
- వైసీపీ ప్రభుత్వంలో గంజాయి హబ్
- జైళ్లలో మగ్గుతున్న గిరిజనులు
- ఏజెన్సీలో పోలీసుల ప్రక్షాళనతో అడ్డుకట్ట

● గంజాయి రవాణాలో జిల్లా కీలకం

జిల్లా గుండా హైవే వెళుతుండడంతో రవాణాలో జిల్లా కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో జిల్లాలో పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడుతూనే ఉంది. గత నెలలో సెబ్ పోలీసులు కాకినాడ నుంచి రాజస్థాన్‌కు తరలిస్తున్న 350 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈనెల 3న బొమ్మూరు పోలీసులు తమిళ నాడుకు తీసుకెళుతున్న 440కిలోల గంజాయిని పట్టుకున్నారు. దీని రవాణాకు వ్యానుకు ప్రత్యేక అర ఏర్పాటుచేయడం చూసి ఆశ్చర్యపోయారు. శనివారం ఒక్కరోజే జిల్లాలో మూడు కేసులు నమోదయ్యాయి. జిల్లాలో గంజాయిపై 2019 నుంచి ఈ ఏడాది జూలై చివరివరకూ 288 కేసులు నమోదయ్యాయి. బహిరంగ మార్కెట్‌లో రూ.124 కోట్ల విలువ చేసే 26 వేల కిలోల గంజాయి పట్టుబడింది. 219 రౌడీషీట్లు ఓపెన్ చేయగా, ఆరుగురిపై పీడీ యాక్టు కింద కేసులు పెట్టారు. 201 వాహనాలను స్వాధీనం చేసుకు న్నారు. 590 మంది సరఫరాదారులను గుర్తించి 460మందిని, 401 మంది అమ్మకందారులకు 350 మందిని అరెస్టు చేశారు. వీరిలో 120 మంది వరకూ ఇతర రాష్ట్రాల వాళ్లు ఉన్నారు.

గత ఐదేళ్లగా సాగు చేసుకున్నోడికి సాగు చేసుకున్నంత అనే చందంగా పరిస్థితి మారిపోయింది. అక్రమాలతో అంటకాగిన వైసీపీ పాలకులు తమకు అనుకూలమైన అధికారులను ఆయా పోలీస్‌స్టేషన్లకు రప్పించుకున్నారు. దీంతో గంజాయిసాగు, రవాణా మరింత సులభం అయిపోయింది. తూర్పు మన్యం లోని దట్టమైన అటవీ ప్రాంతంలో సాగు జరుగుతూ ఉంటుంది. ఏవోబీలోనే అని అధి కారులు చెబుతున్నా..మారేడుమిల్లి, రాజవొమ్మంగి, వై.రా

● పోలీసుల ప్రక్షాళనతోనే

మవరం మండలాలను అనుకొని ఉన్న విశాఖ మన్యంలో గంజాయిని విస్తృతంగా పండిస్తున్నారు. అక్కడి నుంచి ఘాట్ రోడ్డులో నర్సీపట్నం వైపు వెళితే చెక్ పోస్టులు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల మారేడుమిల్లి, అడ్డతీగల, రాజవొమ్మంగి తదితర మార్గాల్లో గంజాయి రవాణా పాయింట్లకు చేరుతుంది. దీనికి అడ్డుకట్ట పడాలంటే ఏజెన్సీ ప్రాంతంలో పోలీసు, ఫారెస్టు అధికారులు, సిబ్బం ది ప్రక్షాళన సమూలంగా జరగాల్సిందే. కూటమి ప్రభు త్వం ఇంకా దృష్టి సారించకపోవడంతో గంజాయి దందా యథావిధిగా కొన'సాగు'తోంది.





ఇటీవల మోతుగూడెం చెక్‌పోస్టువద్ద అంబులెన్స్‌లో గంజాయి రావాణాచేస్తూ దొరికిపోయిన నిందితులు

కూటమి యుద్ధం ఇలా

గంజాయిపై యుద్ధానికి కూటమి ప్రభుత్వం మంత్రి వర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. దీని సిఫార్సులతో గంజాయి, డ్రగ్స్ కట్టడికి యాంటీ నార్కొటిక్ టాస్క్‌ఫోర్స్ (ఏఎన్‌టీఎఫ్) అవసరమైన సిబ్బంది, సంపత్తితో రంగంలోకి దిగబో తోంది. మత్తు పదార్థాల నిల్వ, స్మగ్లింగ్, విక్రయాలతో పాటు గంజాయి సాగు, సరఫరా, వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని తమ నిఘా విభాగంతో పాటు పోలీస్, ఎక్సైజు, రెవెన్యూ విభాగాల సహకారంతో సేకరి స్తోంది. టోల్ ఫ్రీ నెంబరును ఏర్పాటుచేసి ఖచ్చితమైన సమాచారం ఇచ్చిన వారికి నగదు బహుమతి అందజేస్తారు. యాంటీ డ్రగ్ స్క్వాడ్ బృందాలతో గంజాయి సాగును ధ్వంసం చేస్తారు. గంజాయి సాగుతో సంబంధం ఉన్న జిల్లాల సరిహద్దుల్లో పటిష్ట నిఘాతో చెక్‌పోస్టులను ఏర్పాటుచేస్తారు. ఫేషియల్ రికగ్నైజేషన్, ఆటో మేటిక్ నంబరు గుర్తింపు వంటి అధునాతన వ్యవస్థలతో కూడిన సీసీ కెమెరా లను అమర్చుతారు. ఈయుద్ధం కోసం కూటమి ప్రభుత్వం అస్త్రశస్త్రాలతో రంగంలోకి దిగుతోంది. కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరోలో పనిచేసి సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు తెచ్చుకున్న ఐజీ ర్యాంకు అధికారి ఆకే రవికృష్ణను ఏఎన్‌టీఎఫ్ అధిపతిగా నియమించింది. ఇద్దరు ఎస్పీలు, నలుగురు అడిషనల్ ఎస్పీలు, ఆరుగురు డీఎస్పీలు ఉంటారు. ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసే ఏఎన్‌టీఎఫ్ సెల్‌లో 26 మంది ఎస్‌ఐలతో టీం ఉంటుంది. రెగ్యులర్ ఎస్పీ మొత్తం ఆపరేషన్‌ని పర్యవేక్షిస్తుంటారు. గంజాయి సాగు, సరఫరా, అమ్మకం, వాడకం వంటివి ఇకపై గంజాయి కేసులు అమరావతిలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసే ఏఎన్‌టీఎఫ్ పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేస్తారు. ఈ స్టేషన్లలో డీఎస్పీ ర్యాంకు అధికారితో సహా కిందిస్థాయి సిబ్బంది వరకూ 82 మంది ఉంటారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఏఎన్‌టీఎఫ్ సెల్‌లో పనిచేయడానికి సీఐలు, ఎస్‌ఐలు, ఇతర యూనిఫాం సిబ్బందిని 461 మందిని నియమించు కోవడానికి ప్రభుత్వం ఇప్పటికే అనుమతిచ్చింది.

● ఐదు నెలల్లో లక్షల ఆదాయం

ఎకరా సాగుకు రూ.లక్ష వరకూ పెట్టుబడి అవుతుండగా రూ.10లక్షల వరకూ రకం, డిమాండును బట్టి ఆదాయం వస్తోంది. దీంతో సంప్రదాయ పంటలకు స్వస్తి చెప్పి అధునాతన సాంకేతికతతో గంజాయి పండిస్తున్నారు. నీటి కొరత రాకుండా కొండ వాగులకు దగ్గరలో సాగు జరుగుతోంది. స్ప్రింక్లర్లు, డ్రిప్ పరికరాలు వినియోగిస్తున్నారు. చీడపీడలకు, బలానికి మందులు పిచికారి చేస్తున్నారు. ఎకరాకు 500 వరకూ పాదులు పెట్టి ఒక్కో పాదులో 20 వరకూ మొక్కలు నాటతారు. వారంలో మొలకెత్తి నెలలో మొక్క దశకు, ఐదు నెలల్లో పంట చేతికి వచ్చేస్తుంది. తర్వాత గంజాయి ఆకును కోసి ఆరబెడతారు. ఇళ్లలో నాణ్యత, రకం చూపించడానికి కొద్ది మొత్తంలో ఉంచి రహస్య ప్రాంతాల్లో పెద్ద మొత్తాల్లో దాస్తుంటారు. ఆయా ప్రాంతాలకు ఎవరైనా వెళితే ముందుగా ఇంటి వద్ద ఉన్న గంజాయిని మచ్చుకు చూపెడతారు. దీంతో ఏజెన్సీతో పాటు గొర్రెకొండ, నర్సీపట్నం, ప్రత్తిపాడు, తుని తదితర ప్రాంతాలకు చెందిన గిరిజ నేతరులు కూడా ఈ సాగువైపు మొగ్గుతున్నారు. సులభంగా రవాణా చేయడానికి లిక్విడ్, పొడుల రూపంలో కూడా స్థానికంగానే యంత్రాల సహాయంతో తయారు చేసే స్థాయికి గంజాయి సాగు చేరింది.

ఇదిగో 'సాగు'తుంది ఇలా

గత ఐదేళ్లలో ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతంలోని మంచంగిపుట్టు, పాడేరు, అరకు, చింతపల్లి, పెదబయలు, జి.మాడుగుల, హుకుంపేట, సీలేరు తదితర మండలాల్లో.. ముఖ్యంగా విశాఖను ఆనుకొని ఉన్న జిల్లాల్లో కూడా దాదాపు 50 పంచాయతీల పరిధిలో 200 వరకూ మారుమూల గ్రామాల్లో 25 వేల ఎకరాలకు సాగు విస్తరించింది. మన్యంలో రూ.2వేల కోట్ల వరకూ ఏడా దికి వ్యాపారం జరుగుతుందని అంచనా. స్థానికంగా గ్రామాల్లో కిలో రూ.2 వేల నుంచి ప్రారంభమవుతుంది. నాణ్యతను బట్టి రేటు ఉంటుంది. పాడేరు, చింతపల్లిలో రూ.5 వేలు, నర్సీపట్నంలో రూ.10 వేలు పలుకుతుంది. కొనుగోలు దారులు చెప్పిన ప్రాంతానికి చేరిస్తే దూరాన్ని బట్టి ధర ఉంటుంది. దళారులు ఆ బాధ్యతను నిర్వర్తిస్తారు. చింతపల్లి, నర్సీపట్నం, తుని గుండా హైవేకు.. నర్సీపట్నం, కాకరపాడు, రాజవొమ్మంగి, ఏలేశ్వరం ద్వారా ఎర్రవరం దగ్గర హైవేకు.. సీలేరు, డొంకరాయి, చింతూరు, మారేడుమిల్లి, రంపచోడవరం, రాజమహేంద్రవరం.. చింతపల్లి, సీలేరు, డొంకరాయి, చింతూరు, భద్రాచలం గుండా తెలంగాణకు రవాణా చేస్తున్నారు. ఏడాది పొడవునా సరఫరా జరుగు తోంది. సామర్లకోట, రాజమండ్రి రైల్వేస్టేషన్ల ద్వారా కూడా గంజాయిని తీసుకె ళ్తున్నారు. తమిళనాడులోని సేలం, ఈరోడ్, కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, హైదరా బాద్‌కు ఎక్కువగా వెళుతోంది. తమిళనాడు, ఢిల్లీ, రాజస్థాన్, కర్నాటక, ఒరిసా వంటి సుదూర ప్రాంతాలకు చేరిస్తే కిలోకి రూ.50వేలు, హైదరాబాద్‌లో అప్పగిస్తే రూ.20 వేలు ముడుతుంది.

గంజాయి నిర్మూలను ఉన్నతాధికారులు ఆప సోపాలు పడుతుంటే స్థానిక సిబ్బంది మాత్రం కళ్లకు గంతలు కట్టుకుని విధులు నిర్వర్తిస్తుంటారు. ఏజె న్సీ మండలాల్లో బేస్ క్యాంపులు ఉంటాయి. పోలీసుల చెక్ పోస్టులు.. అటవీ సంపద అక్రమంగా తరలిపోకుండా ఫారెస్ట్ చెక్ పోస్టులు మండలానికి సుమారు 15వరకూ ఉంటాయి. మారేడుమిల్లి, రాజవొమ్మ ంగి, చింతూరు, జడ్డంగి తదితర పోలీస్‌స్టేషన్లు రోడ్డుపక్కనే చూస్తుంటాయి. కానీ అరకొర తప్ప భారీ తరలింపు లు వాటికి కనిపించవు.

● మామ్మూళ్ల మైకం మామూలే

గంజాయి సాగు, రవాణా వంటి విషయాలు పోలీసు, ఫారెస్టు వాళ్లకు తెలియని తంతు కాదనే వాదనా ఉంది. గంజాయి రవాణాకు సహరిస్తున్న మోతుగూడెం ఎస్‌ఐ, కాని స్టేబుల్ గతంలో అరెస్టయ్యారు. పోలీసులు చూసీచూడకుండా వదిలేయ డానికి 'ఒప్పందాలు' ఉంటాయని స్థానికులు చెబుతుంటారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దులోని గ్రామాలు కావడంతో నక్సల్స్ ప్రభావం ఉంటుంది. శాటిలైట్ ఇమేజ్‌లుద్వారా సాగు జరగడంలేదని తెలు స్తోందని పోలీసుల ఉన్నతాధికారులు చెబుతున్నా గంజాయి సాగుకు కలిసొస్తుంది. మైదాన ప్రాంతాలకు తరలి పోతున్న వేల కిలోల గంజాయి ఆ మాటలను వెక్కిరిస్తోంది.





దగ్గుపాటి పురందేశ్వరిని గజమాలతో సత్కరిస్తున్న నాయకులు, గుణ్ణం చంద్రమౌళిని సత్కరిస్తున్న బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి

నిరుపేదల అభివృద్ధికి చేయూత అందించాలి

● బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

సర్పవరంజంక్షన్, ఆగస్టు 25: ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో ఎన్నో ఇబ్బందులకు గురిచేశారు. రాజకీయ కక్షతో విద్య, వ్యాపార, పారిశ్రామిక సంస్థలు, రంగాలపై పగబట్టి మూసివేయించారు. కమ్మ కులంలో పుట్టడమే నేరంగా దాడులు చేయించి పక్క రాష్ట్రాలకు పారిపోయేలా గత పాలకులు చేశారు. దుర్మార్గపు ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు దేశంలో, ఇతర దేశాల్లో ఎక్కడెక్కడ ఉన్నవారంత కలసి వచ్చి సంఘటితంగా తగిన బుద్ధి చెప్పారు. కమ్మ సామాజిక వర్గం వారంతా సంఘటితంగా ఉంటూ హక్కులు సాధించు కుంటూ మనలో ఉన్న నిరుపేదల అభివృద్ధికి చేయూత అందించే విధంగా కృషి చేయాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యు రాలు దగ్గుబాటి పురందేశ్వరి కోరారు. ఆదివారం ఆర్టీవో ఆఫీసు రోడ్డులో గల కాకినాడలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కమ్మ మహాజన సంఘం అధ్యక్షుడు చుండ్రు గోవిందరాజు అధ్యక్షతన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందే శ్వరి, టీడీపీకి చెందిన రాజమహేంద్రవరం రూరల్, మండపేట ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వేగుళ్ల జోగేశ్వరరావులకు ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమ్మ కులం దాతృత్వం గురించి తెలియని వారుండరన్నారు. ఎన్టీఆర్ కమ్మసామాజిక వర్గానికి చెందిన వ్యక్తే అయినా ఒక్క కులానికే కాక యావత్తు ప్రపంచానికి తెలుగువారి ఖ్యాతి తెలిపిన మహోన్నతి వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అన్నారు. కులం మనకు బలం కావాలే తప్పా, ఇతర కులాలకు భారం కాకూడదని ఆదర్శంగా నిలవాని కోరారు. మంచి ప్రభుత్వాన్ని, ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సుపరిపాలన అందించే గొప్ప ఆలోచనతో కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసిన వారందరికీ జరి గిన సన్మానమే ఈ అరుదైన సత్కారంగా భావిస్తున్నట్లు చెప్పారు. వ్యవస్థలను నాసనం చేసి, నియంతృత్వ పాలనతో రాష్ట్రాన్ని సొంత జాగీరులా చేసిన జగన్ పై అనేక పోరాటాలు చేసినట్లు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. ఆడపిల్లల సంఖ్య తగ్గడం మంచిది కాదని యువత సంఖ్య పెంపు కోసం ఆలోచన చేయాలని కోరారు. జగన్‌కు కృతజ్ఞతలు చెప్పుకోవాలని, కమ్మవాళ్లను తొక్కేయాలని చేయని ప్రయత్నంలేదని, దాంతో ఎక్కడెక్కడ ఉంటున్న వారంతా వచ్చి సంఘటితమై ఇతర కులాలతో కలసి జగన్‌పాలనకు చరమగీతం పాడార ని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పురందేశ్వరి చేతుల మీదుగా గుణ్ణం చంద్రమౌళి, బొడ్డు వెంకటరమణ చౌదరి, మేకా లక్ష్మణ రావు, నెక్కంటి సుబ్బారాయుడు, యార్లగడ్డ వీర్రాజు తదితరులను సత్కరిం చారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

అనంతబాబు అక్రమాల్లో అధికారులూ పాత్రధారులే

● ఏబీఎన్ లైవ్‌లో ఐపీఎస్, ఐఏఎస్‌లపై ఆరోపణలు చేసిన రంప ఎమ్మెల్యే శిరీష

అమరావతి(ఆంధ్రజ్యోతి), ఆగస్టు 25: అల్లూరి జిల్లా రంపచోడవరం ఎమ్మెల్సీ అనంతబాబు అక్రమాల్లో ఆయా శాఖల ఉన్నతాధికారులూ పాత్రధా రులేనంటూ, గత పదేళ్లలో అనంతబాబు చేసిన అక్రమాలపై రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష ఆరోపించారు. ఆదివారం ఏబీఎన్ లైవ్‌లో పాల్గొన్న ఆమె అనంతబాబు బూతు వీడియో దగ్గర నుంచి ఆయన పాల్పడ్డ అక్రమాల వరకూ చిట్టా విప్పారు. రంపచోడవరం మన్యాన్ని అడ్డాగా చేసుకొని అన్ని వనరులనూ ఆదాయంగా మార్చుకున్నారని, ఇందులో జగన్ ప్రభుత్వ పెద్దల తో పాటు, రెవెన్యూ, పోలీసు, అటవీశాఖల్లోని ఉన్నతాధికారులు కూడా పాలు పంచుకున్నారన్నారు. ముఖ్యంగా ఆయన అక్రమాల్లో ఐఏఎస్, ఐపీఎస్ అధి కారులు కూడా భాగస్వామ్యులు కావడం బాధాకరమని పేర్కొన్నారు. గత పదేళ్లుగా అనంతబాబు ఇక్కడ అన్ని వ్యవస్థలను తన గుప్పెట్లో పెట్టుకుని, నేరాలు, ఘోరాలకు పాల్పడ్డారని, వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో అయితే ఆయ నకు అడ్డే లేకుండాపోయిందన్నారు. మొత్తం గత ఐదేళ్లలో జరిగిన భాగోతాల న్నింటిపైనా విచారణ జరిపించాలని ఆమె కోరారు. రంపచోడవరం ఏఎస్పీ తీరుపై కూడా శిరీష ఆరోపణలు చేశారు. ఎమ్మెల్సీ అనంతబాబు బూతువీ డియో కలకలం అయ్యాక, దానిని మార్ఫింగ్ వీడియోగా చెప్పుకుని తనను ఎవరో బ్లాక్‌మెయిల్ చేసి తన వద్ద లక్షలాది రూపాయలు గుంజేశారని, వారి పై చర్యలు తీసుకోవాలని తాను పోలీసులకు ఫిర్యాదు చేశానని అనంతబాబు కథలు అల్లారన్నారు. నిజానికి ఆరునెలల నుంచి ఒక ఎమ్మెల్సీని ఎవరో బ్లాక్ మెయిల్ చేస్తే, లక్షలాది రూపాయలను గుంజేస్తే వారి ప్రభుత్వంలో ఎటు వంటి చర్యలూ తీసుకోకుండా ఉంటారా అంటూ ఆమె ప్రశ్నించారు. నిజానికి పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు అంది ఉండదని, అయితే రంపచోడవరం ఏఎస్పీ మాత్రం తనకు వాట్సాప్‌లో ఫిర్యాదు అందిందని చెప్పడాన్ని ఆమె త ప్పుబట్టారు. ఇదిలావుండగా వీధి సుబ్రమణ్యం కేసులో అనంతబాబుతో పాటు ఆయన 12 మంది బృందం పాల్గొంటే కేవలం అనంతబాబు మాత్రం నేరం తనపై వేసుకుని తన బృందాన్ని కాపాడుకున్నారని ఎమ్మెల్యే అన్నారు. మన్యంలో చోటు చేసుకున్న అక్రమాలన్నిటిపైనా, అనంతబాబు వైఖరిపైనా వ చ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఖచ్చితంగా చర్చించి తగు విచారణతోపాటు బాధ్యు లందరిపైనా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరతానని ఆమె చెప్పారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడి మృతి

తాళ్లరేవు, ఆగస్టు 25: ఏటీఎంలో డబ్బులు తీసుకునేందుకు యానాం వెళు తుండగా దారిమధ్యలో ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో యువ కుడు మృతి చెందాడు. కోరింగ పోలీసుల వివరాల ప్రకారం... కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం గాడిమొగ గ్రామానికి చెందిన మల్లాడి గంగాధరవర్మ (27) యానాంలో ఏటీఎంలో డబ్బులు తీసుకునేందుకు ద్విచక్రవాహనంపై వెళుతుండగా పోలేకుర్రు పంచాయతీ సుంకటరేవు వద్ద 216 జాతీయరహారిపై యానాం నుంచి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తలకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం అంబులెన్స్‌లో తరలించారు. ఎస్‌ఐ పి.సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

1నుంచి శ్రీపాద శ్రీవల్లభ జయంతి సప్తాహ మహోత్సవాలు

● వారం రోజులు ప్రత్యేక పూజలు



పిఠాపురం, ఆగస్టు 25: దేశవ్యాప ్తంగా శ్రీపాదుని జన్మస్థానంగా విరాజి ల్లుతున్న పిఠాపురం పట్టణంలోని శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానంలో సెప్టెంబరు 1 నుంచి 7వ తేదీ వరకూ శ్రీపాదశ్రీవల్లభ జయంతి సప్తాహ మహోత్సవాలు జరగనున్నాయి. వారం రోజులపాటు ప్రత్యేక పూజలు, కా ర్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు మహారాష్ట్ర, కర్నాటక, గుజరాత్, ఒరిస్సా, పశ్చిమబెంగాల్‌తోపాటు ఉత్తరాది, ఉభయ తెలుగు రాష్ట్రాల భక్తులు అధికంగా తరలివస్తారు. ఈ నేపథ్యంలో వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతిరోజు ఉదయం మహాగణపతిపూజ, కలశస్థాపన, శ్రీపాద శ్రీవల్లభుల వారి మహిమాన్విత దివ్య పాదపద్మములకు మహాన్యాసపూర్వక శతరుద్రాభిషేకం, శ్రీసూక్త, పురుష సూక్తములతో సహస్ర నామార్చన, మంగళహారతి, మంత్రపుష్పము, వేదపారాయణ, తీర్థప్రసాద వినియోగం, రుత్విక్కులచే దత్త మూలమంత్ర అనుష్ఠానం, గణపతి అధర్వ ఉపనిషత్ పారాయణ, శ్రీ గురుచరిత్ర పారాయణ, శ్రీపాద శ్రీవల్లభ చరిత్ర పారాయణ జరుగుతాయి. సాయంత్రం 4గంటలకు అగ్ని ప్రతిష్ఠాపన, దత్త మంత్ర హోమం, సాయంత్రం 5గంటలకు శ్రీపాద శ్రీవల్లభుల వారి దివ్య పాదపద్మ ములకు వివిధహారతులు, స్వామివారికి పల్లకిసేవ, సాయంకాలార్చన, మ ంగళహారతి నిర్వహిస్తారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.

పుష్పపూజలు

1వ తేదీన ఆదివారం శ్రీపాదశ్రీవల్లభులకు సర్వపుష్ప పూజ, 2న లక్ష బిల్వార్చన, 3న సహస్ర చామంతి పూజ, 4న సహస్ర లిలీ పుష్పపూజ, 5న లక్ష తులసి అర్చన, 6న సహస్ర గులాబి అర్చన, 7న శ్రీపాద జయంతి రోజున పూలంగి సేవ, మారేడుపత్రి పూజ, పూర్ణాహుతి జరుగుతాయి. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ, సాయంత్రం రథోత్సవం నిర్వహిస్తారు. జయంతి ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌క ల్యాణ్ సూచనలకు అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్.సౌజన్య తెలిపారు. భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొ నాలని ఆమె కోరారు.

వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీలు

సామర్లకోట, ఆగస్టు 25: సికింద్రాబాద్ నుంచి విశాఖకు వెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఆదివారం విజయవాడ డివిజన్ సీని యర్ కమ్మర్షియల్ మేనేజరు రాంబాబు తనిఖీలు నిర్వహించారు. రైలులో ఐఆర్‌సీటీసీ ద్వారా అందుతున్న ఆహార సదుపాయాలు, ఎమ్మార్పీధరలకే విక్రయాలు జరుగుతుందీ, లేనిదీ తెలుసుకునేందుకు తదితర అంశాలపై ప్రయాణికులనుంచి ఆరా తీశారు. ప్రయాణికుల నుంచి అభిప్రాయాలను సైతం తెలుసుకుని నమోదు చేసుకున్నారు. మెజార్టీ ప్రయాణికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌రైలులో మెరుగైన సేవలందించేందుకు ఈ తనిఖీలు దోహదపడతాయని రాంబాబు చెప్పారు. విజయవాడ నుంచి వందేభారత్ రైలులో సామర్లకోట వరకూ డీసీఎం ప్రయా ణించారు. సామర్లకోటలో దిగి మరో రైలులో విజయవాడ వైపు వెళ్ళే రైలులో తనిఖీల నిమిత్తం సీనియర్ డీసీఎం తరలివెళ్లారు.

కొత్తపేటలో నందమూరి బాలకృష్ణ సందడి

ఒక వివాహ రిసెప్షన్‌కు హాజరు

భారీగా తరలివచ్చిన అభిమానులు

కొత్తపేట, ఆగస్టు 25: ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన ప్రముఖ సిద్ధాంతి కారుపర్తి నాగమల్లేశ్వరరావు కుమారుడు రిసెప్షెన్‌కు కొత్తపేట విచ్చేశారు.ఆర్‌ఎస్ బీసీ కన్వెన్షన్ హాలులో జరిగిన వేడుక లకు హాజరై కాసేపు సందడి చేశారు. విషయం తెలియడంతో పెద్దఎత్తున అభి మానులు అక్కడికి చేరుకున్నారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ బాలకృష్ణను కలిశారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వాడపల్లి శ్రీ వేంక టేశ్వరస్వామి చిత్రపటాన్ని అందించి స్వాగతం పలికారు.స్వాగతం పలికిన వారిలో పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేన ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, కరుటూరి నరసింహారావు, బూసి జయలక్ష్మిభాస్కరరావు తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే సత్యానందరావు, జనసేన ఇన్‌చార్జ్ శ్రీనివాస్

అంతర్జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ అంపైర్‌గా శ్రీనివాస్



అమలాపురం టౌన్, ఆగస్టు 25: బ్యాడ్మింటన్ వర ల్డ్ ఫెడరేషన్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండి యా ఆధ్వర్యంలో మహారాష్ట్రలోని పూణేలో జరగను న్న ఇండియా జూనియర్ ఇంటర్నేషనల్ గ్రాండ్ ప్రి క్స్ మెగా టోర్నమెంటుకు అమలాపురం రూరల్ మం డలం కొంకాపల్లికి చెందిన బ్యాడ్మింటన్ అంపైర్ పా యసం శ్రీనివాస్‌ను న్యాయనిర్ణేతగా నియమిస్తూ ఉ త్తర్వులు విడుదల చేశారు. ఈ నెల 27 నుంచి సెప్టెంబరు 1వ తేదీ వరకు ఈ టోర్నమెంటు జరుగుతుందని శ్రీనివాసరావు తెలిపారు. ఇండియా, చైనా, ఇండోనే షియా, కొరియా, మలేషియా, డెన్మార్క్‌తో పాటు వివిధ దేశాల క్రీడాకారులు ఈ మెగా టోర్నమెంట్‌లో పాల్గొంటారని తెలిపారు. ప్రతిష్టాత్మకమైన టోర్నమెంటుకు న్యాయ నిర్ణేతగా రాష్ట్రం నుంచి శ్రీనివాసరావుకు మాత్రమే అవకాశం దక్కింది. ప్ర స్తుతం ఈయన అయినవిల్లి మండలం నల్లచెరువు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశా ల ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేషన్ కార్య దర్శి అంకమ్మచౌదరి, జిల్లా అసోసియేషన్ కార్యదర్శి కొత్తపల్లి బాలసుబ్రహ్మణ్యం, కోనసీమ షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు మెట్ల రమణబాబు, ఒ లింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లాడ శరత్‌బాబు, బీవీసీ విద్యాసంస్థల అధినే త బోనం కనకయ్య, గంధం పల్లంరాజు, రంకిరెడ్డి కాశీవిశ్వనాథం, హెచ్‌ఎం అక్క ల వెంకట్రావు అభినందించారు.

చంద్రబాబు చేయూతతో అద్దంకికి రీజెన్సీ సిరామిక్స్

● యానాంలో తాత్కాలికంగా మూసివేత ● చేయూత ఇవ్వని పుదుచ్చేరి ప్రభుత్వం

యానాం, ఆగస్టు 25: ఏపీ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు చేయూతతో యానాం రీజెన్సీ సిరామిక్స్ టైల్స్ పరిశ్రమ బాపట్ల జిల్లా అద్దంకికి తరలిపోనున్నది. యానాంలో పరిశ్రమను పునఃప్రారంభించేందుకు యాజమాన్యం చర్యలు తీసుకుంది. పుదుచ్చేరి ప్రభుత్వం నుంచి ఏవిధమైనా సహకారం లేకపోవడంతో పరి శ్రమను పునఃప్రారంభించేందుకు యాజామాన్యం ముందుకు రాలేదు. ఎన్నో విధాలుగా కోరినప్పటికీ ప్రభుత్వం నుంచి తగిన సహకారాం లేకపోవంతో యాజమాన్యం ఆంధ్రాకు వెళ్లడానికి నిర్ణయం తీసుకుంది. ఇటీవల సీఎం చంద్రబాబుతో రీజెన్సీ సంస్థల చైర్మన్ డాక్టర్ జి.ఎన్.నాయుడు, ఎండీ డాక్టర్ సత్యేంద్రప్రసాద్ సమావేశమ య్యారు. పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వపరంగా చేయూత ఇస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చా రు. దీంతో బాపట్ల జిల్లా అద్దంకికి రీజెన్సీ పరిశ్రమను తరలిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో కొన్నిరోజులుగా యానాం పరిశ్ర మలో జరుగుతున్న పనులను తాత్కాలికంగా నిలిపివేశారు.

రీజెన్సీ యాజమాన్యం ముందుకు వస్తే ప్రభుత్వంతో చర్చిస్తా : మల్లాడి

యానాంలో రీజెన్సీ పరిశ్రమ యాజమాన్యం ముందుకు వస్తే వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరి ష్కారానికి చర్యలు తీసుకుంటామని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. యానాంలో పరిశ్రమ ఉండాలని కోరుకుంటున్నానన్నారు. యాజ మాన్యం, కార్మికుల్లో పట్టు విడుపులు లేకపోవడంతో దురదృష్టకరమైన సంఘటన చోటుచేసుకోవడం అనంతరం పరిశ్రమ మూతపడిందన్నారు. అప్పుడే తాను నాయకులతో కలిసి హైదరాబాద్ వెళ్లి రీజెన్సీ సంస్థ చైర్మన్ డాక్టర్ జి.ఎన్.నాయుడును కలిసి యానాంలో పరిశ్రమ తిరిగి ప్రారంభించాలని కోరానన్నారు.

డెంగీ జ్వరంతో 25 ఏళ్ల మహిళ మృతి

ద్రాక్షారామ, ఆగస్టు 25: డెంగీ జ్వరంతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం వెలంపాలెం గ్రామానికి చెందిన అడపా పా వని(25) ఆదివారం కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో మృతిచెందింది. ఈ నెల 19న అడపా పావని సోదరుడికి రాఖీ కట్టేందుకు తన పుట్టింటికి సంపర వెళ్లింది. జ్వరంతో రావడంతో స్థానికంగా చికిత్స పొందింది. అనంతరం కాకినా డ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో ఈనెల 24న సాయంత్రం వెంటిలేటర్‌పై అంబులెన్స్‌లో కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. జీజీహెచ్‌లో చికిత్సపొందుతూ ఆదివారం ఉదయం మృతిచెందింది. మృతదే హాన్ని బంధువులకు అప్పగించారు. కాగా పావని భర్త గోపాలకృష్ణ మెడికల్ షాపు నిర్వహిస్తుంటారు. వీరికి నాలుగేళ్ల బాలుడు, మూడేళ్ల బాలిక ఉన్నారు.

తూర్పుగోదావరి
• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం
ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

ఏజెన్సీ సమాచారం



లబ్దిదారుల చెక్కును అందజేస్తున్న ఐటీడీఏ పీవో సింహాచలం

మహిళా సంఘాలు ఆర్థికాభివృద్ధి చెందేలా

లక్‌పతి దీదీ పథకం : పీవో

రంపచోడవరం, ఆగస్టు 25: మహిళా సంఘాలు ఆర్థికాభివృద్ధి చెందేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్‌పతి దీదీ పథకం ప్రవేశపెట్టారని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం తెలిపారు. ఆదివారం ప్రధానమంత్రి లక్ పతి దీదీ పథకం ప్రారంభించిన కార్యక్రమాన్ని స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో లైవ్ ద్వారా వీక్షించారు. ఈసందర్భంగా పీవో మాట్లాడుతూ లక్ పతి దీదీ పథకం ద్వారా మహిళా లక్షాధికారి అయ్యేలా కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ ద్వారా ప్రతి గ్రామంలో ఆర్థికంగా వెనుకబడిన మహిళలను గుర్తించామన్నారు. స్వయం సహాయక సంఘాలలో నిరుపేద మహిళలను గుర్తించి సుస్థిరమైన జీవనోపాధులు కల్పించామన్నారు. వెలుగు ఏపీడీ శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా రుణాలు వివిధ రకాలుగా పొందవచ్చునని తెలిపారు. అనంతరం సీఆర్‌పీలు సర్వేలో గుర్తించిన 10 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. 1056 మందికి రూ.6కోట్ల 49 లక్షల 80వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పండా కుమారి, ఎంపీటీసీ ఉలవల లక్ష్మి, డీపీఎంలు అపర్ణ, పరమేశ్వరరావు, ఏపీఎం అప్పారావు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

నీట మునిగిన వరి పొలాలు

• రోడ్డుపై రైతుల ధర్నా





వర్షాలకు నీట మునిగిన వరిపంట, రోడ్డుపై బైఠాయించిన రైతులు

రాజవొమ్మంగి,ఆగస్టు 25: మండలంలోని జాతీయరహదారి నిర్మాణంలో జాప్యం వల్ల సుమారు 40 ఎకరాల్లో వరి పంట నీటమునిగిందంటూ రైతులు రోడ్డుపై ధర్నాకు దిగారు. శనివారం తెల్లవారుజాము నుంచి కురిసిన వర్షానికి మండలంలోని చెరుకుంపాలెం పంచాయతీలో 30మంది రైతులకు చెందిన నలభై ఎకరాలు నీటమునిగాయి. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా అసంపూర్తిగా పనులు చేసి వదిలేయడంతో, కొక్కిరిగెడ్డ వాగుకు వెళ్లే కాలువ మూసుకుపోవడంతో వరదనీరు పొలాల్లోకి చేరిందని రైతులు అసహనం వ్యక్తం చేశారు. జాతీయరహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. జాతీయరహదారి నిర్మాణానికి సంబంధించిన ఇంజనీర్ రైతుల వద్దకు వచ్చి ప్రకృతి వైపరీత్యాలకు మేము ఏమీ చేయలేమంటూ సమాధానమిచ్చారు. దానిపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజవొమ్మంగి సీఐ సన్యాసినాయుడు ఘటనా స్థలానికి వెళ్లి రైతులకు నచ్చజెపారు. పనులు యుద్ధప్రాతిపదికన చేపడతామని జాతీయ రహదారి నిర్మాణ సిబ్బంది హామీ ఇవ్వడంతో రైతులు రోడ్డుపై వాహనాలు తిరగనిచ్చారు. అనంతరం సీఐ సన్యాసినాయుడు రైతులతో కలిసి నీటమునిగిన పంటలను పరిశీలించారు. చెరుకుంపాలెం ఎంపీటీసీ మీనవల్లి సుబ్బరావు మాట్లాడుతూ జాతీయరహదారి నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండడంతో వ్యవసాయ సమయంలో తాము నష్టపోతామని ఇప్పటికే అధికారులకు తెలిపినా ఎవరూ చర్యలు చేపట్టలేదన్నారు. ప్రస్తుతం జరిగిన నష్టంపై రెవెన్యూ, జాతీయరహదారి నిర్మాణ అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. చెరుకుంపాలెం గ్రామ శివారులో శనివారం కురిసిన వర్షానికి వరద నీరు రోడ్డుపైకి చేరడంతో బీటీ రోడ్డు కొట్టుకుపోయింది.

ఎమ్మెల్యే శిరీషదేవి సేవలు అభినందనీయం



ఎమ్మెల్యే శిరీషదేవిని సత్కరిస్తున్న ఐక్య వేదిక నాయకులు

రంపచోడవరం, ఆగస్టు 25: ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి సేవలు అభినందనీయమని 93 బీసీ కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మాకిరెడ్డి భాస్కర్ గణేష్‌బాబు అన్నారు. ఆదివారం ఐక్య వేదిక ఆధ్వర్యంలో శిరీషదేవిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శిరీషదేవి చిన్నవయస్సులోనే ఎమ్మెల్యేగా గెలుపొందడం, చేస్తున్న సేవా కార్యక్రమాలు, సొంత నిధులతో అంబులెన్స్ ఏర్పాటు గర్వించదగిన విష యమన్నారు. కార్యక్రమంలో 93 కులాల బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కోశాధికారి నక్కకిషోర్, వనమూడి రాజు, తంగెళ్ళ మోహన్, పెంటపాడి అనంతమోహన్, సిద్ధా వెంకన్నదొర, సలాది బాపిరాజు, నూరు, గణేష్, సత్తిబాబు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అనంతబాబుపై చర్యలు తీసుకోవాలి

అడ్డతీగల, ఆగస్టు 25 : స్థానిక ఎమ్మెల్సీ అనంతబాబు ఏజన్సీలో ప్రతిఒక్కరినీ బెదిరించడం, సమాజం సిగ్గుపడే విధంగా అమ్మాయిలతో న్యూడ్ వీడియోకు నిరసనగా స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, తెలుగు యువత అధ్యక్షుడు విజయ భాస్కర్ పిలుపుమేరకు అడ్డతీగల సీతపల్లి సెంటర్ నుంచి అనంతబాబు నుంచి మహిళలకు రక్షణ కల్పించాలని, అనంతబాబును ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని, ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అంతే కాకుండా డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యకేసులో మరో 12మంది నిందితులు ఉన్నారని ఈ కేసును త్వరితగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్సీ డౌన్‌డౌన్ అంటూ దేవి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతబాబు దిష్టిబొమ్మను మహిళా కార్యకర్తలు దహనం చేశారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి అనంతబాబును అరెస్టు చేయాలని కూటమి నేతలు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు హరి బాబు, లచ్చిరెడ్డి, అక్కపల్లి పండు, ఎడ్లశ్రీను, ప్రభాకర్, వీరలక్ష్మీ, సత్యవతి, జయరామ్, స్వప్నకుమారి, పొడుగు సాయి, బాపనమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పొల్లూరు జలపాతం వద్ద తమ్ముడు షూటింగ్



పొల్లూరు జలపాతం వద్ద తమ్ముడు షూటింగ్ సందడి



షూటింగ్‌కు హాజరైన హీరో నితిన్

మోతుగూడెం, ఆగస్టు 25: చింతూరు మండలం మోతుగూడెం పరిధిలో ఉన్న పొల్లూరు జలపాతం వద్ద ఆదివారం తమ్ముడు షూటింగ్ జరిగింది. ఈ షూటింగ్‌లో హీరో నితిన్ హీరోయిన్ వర్ష, సీనియర్ నటి లయపై కొన్ని సన్నివేశాలను తీశారు. తమ్ముడు చిత్రాన్ని డైరెక్టర్ శ్రీరామ్ డైరెక్షన్‌లో నిర్మాత దిల్‌రాజు పాల్గొన్నారు. దీంతో సం దడి వాతావరణం నెలకొంది. దీన్ని చూసేందుకు ప్రజలు తరలివచ్చారు.

లెప్రసీ వ్యాధిపై అవగాహన సదస్సు

రాజమహేంద్రవరం కల్చరల్, ఆగస్టు 25: కుష్ఠు అంటువ్యాధి కాదని డాక్టర్ రంగనాథ్ అన్నారు. పిడింగొయ్యి గ్రామంలో బ్రైటర్ ఫీచర్ డెవలప్‌మెంట్ ట్రస్టు రీచ్‌మి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఆదివారం కుష్ఠు వ్యాధిపై అవగాహన సదస్సు జరిగింది. సదస్సు అనంతరం తెల్లమేకల సూర్యకృష్ణమణి దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ గంధం వెంకటరత్నం, ఆర్.ఈశ్వర్, తోట వెంకటేశ్వరరావు, కొలూరి పాపారావు, వీరమల్లు నాగరాజు, విత్తనాల శేఖర్‌బాబు, బాబ్జీ, వినీల పాల్గొన్నారు.

ప్రజాధనం..రాళ్లపాలు!



రాజమహేంద్రవరం పుష్కరాల రేవులో నాణ్యతలేని రాళ్లు

- నగరంలోని ప్రధాన కూడళ్లలో రాళ్లు పేర్చిన గత ప్రభుత్వం
- ఏడాదికే కుంగిపాటు.. ఎగుడుదిగుడుగా మారిన వైనం
- పైకి లేచిపోయి ప్రమాదకరంగా మారుతున్న రాళ్లు
- పనుల్లో నాణ్యతాలోపం.. అనాలోచిత నిర్ణయాలు
- కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 25: రాజమహేంద్రవరాన్ని రోమ్ నగరాన్ని తలదన్నే విధంగా హిస్టారికల్‌గా మార్చాలనే ఆలోచనతో గత ప్రభుత్వం చేసిన ప్రయత్నం బెడిసి కొట్టింది. ఈ రాళ్లూరప్పలు పేర్చుతున్నప్పుడే ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. అయినా ఎవ్వరేమనుకుంటే నాకేంటి అన్నట్టుగా మాజీ ఎంపీ చేసిన నిర్వాహకం ఇప్పుడు కనిపిస్తోంది. ఒక బైక్ గాని, కారు గాని వెళ్లినప్పుడు కిందకు కుంగి పైకి లేస్తుంటే అప్పుడు తెలుస్తుంది కూడళ్లలో వేసిన రాళ్లు కుంగిపోయాయని. రాజమహేంద్రవరంలో పుష్కరాలరేవు, దేవిచౌక్‌తో పాటు కొన్ని ముఖ్యమైన కూడళ్లలో రాళ్లను పేర్చారు. వాటికి సుమారు రూ.2 కోట్లు ఖర్చుచేశారు. అవి నిర్మించి ఏడాదయ్యిందంతే అప్పుడే అవి కుంగిపోయాయి. వర్షం పడినప్పుడు వాటిల్లో నీరు చేరుతుంది. దీంతో ఆ కూడళ్లలలో సాధించిందేంటో అర్థం కాని పరిస్థితి. ఈ కూడళ్లలో గతంలో వర్షం పడితే రహదారుల గుండా నీరు పారుతున్నప్పుడు ఎటువంటి అడ్డంకులు ఉండేవి కావు, దీంతో నీరు పల్లానికి వెళ్లి డ్రైనేజీలోకి చేరేది. ఇప్పుడు రాళ్లపేర్చిన కూడళ్లకు వెలుపల నీరు నిలిచిపోతోంది. చెత్త మొత్తం రాళ్ల మధ్య నిలిచిపోయి సిల్ట్ వుండిపోతుంది. చరిత్ర సంగతి దేవుడేరుగు రాళ్లలో పేరుకుపోతున్న సిల్ట్‌ను తీయడం కష్టంగా మారింది. దీంతో అందులోనే ఎండిపోయి ధూళిగా మారుతుంది. కోట్లు ఖర్చుచేసి నిర్మించిన రాళ్ల కూడళ్ల నాణ్యత లేమితో ఏడాదికే పాడైపోయి పూర్తిగా కుంగిపోయి ఎగుడుదిగుడుగా మారి ఇబ్బందులు కలిగిస్తున్నాయి. రాళ్ల మధ్యన వేసిన నాణ్యతలేని సిమ్మెంట్ వదిలేసి రాళ్లు ఊగిసలాడుతున్నాయి.

రహదారులు గుంతల మయం

రాజమహేంద్రవరంలో కొన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో రహదారులు గుంతల మయంగా మారాయి. నిర్మించి కనీసం ఏడాదిన్నర కూడా కాకుండానే పాడైపోవడం విమర్శలకు తావిస్తోంది. నగరపాలక సంస్థ సాధారణ నిధులతో తారు, సీసీ రోడ్లు నిర్మించారు. అయితే రహదారుల్లో అప్పుడే గుంతలు పడ్డాయి. వాహనాదారులు వెళ్లినప్పుడు చాలా ఇబ్బం దులు ఎదురౌతున్నాయి. కొంతమంది బైక్‌లు అదుపుతప్పి ప్రమాదాల బా రిన పడుతున్నారు. గుంతలు పడిన రోడ్ల నాణ్యతపై అనుమా





పుష్కరాల రేవు ఫుట్‌పాత్‌పై లేచిన రాళ్లు

నాలు వ్యక్తమౌతున్నాయి. క్వాలిటీ కంట్రోల్ తనిఖీలు చే శాక గాని వాటి బిల్లులు మంజూరు కావు అటువంటిది బిల్లులు మంజూరవ్వడంతో నాణ్యతా తనిఖీలు చేసిన వారు నాణ్యత లేమిని పరిశీలించడ లేదా అనే విమర్శలు వ్యక్తమౌతున్నాయి. నగరంలో సిటీ హస్పిటల్ సెంటర్ చర్చి సమీపంలోను, కంబాలచెరువు దండిమార్చ్ విగ్రహాలు ఎదురుగా స్వతంత్ర రోడ్డులోను, సీతంపేట అన్నపూర్ణ హాస్పిటల్ నుంచి కంబాలచెరువు వెళ్లే రోడ్డు, కోరుకొండ రోడ్డు, క్వారీ రోడ్డు గుంతలమయంగా మారాయి. బైపాస్ రోడ్డులో చర్చి సిగ్నెల్ పాయింట్ నుంచి ఆజాద్ చౌక్ రోడ్డు ఇరువైపుల బాగా పాడైపోయియి. ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనా పనులు చేపట్టలేదు .

కార్పొరేషన్ నిధులతోనే 80 శాతం పనులు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు రూ.125 కోట్ల ప్రత్యేక నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని గతంలో వైసీపీ ప్రజాప్రతినిధులు డంకా భజాయించారు. తీరా యాక్షన్‌లోకి వెళితే రూ.18 కోట్లు మాత్రమే వచ్చినట్టు తెలిసింది. మిగిలినదంతా నగరపాలక సంస్థ సాధారణ నిధులతో చేసినవే. ప్రత్యేకనిధులు విషయం ఎలా ఉన్నా 80శాతం పనులు కార్పొరేషన్ నిధులతోనే సాగాయి. ఇప్పుడు ఆయా పనుల డొల్లతనం బయటపడుతోంది. రాజమహేంద్రవరం మెయిన్‌రోడ్డులో సెంటర్ లైటింగ్‌కు భూమిలో కాంక్రీటు దిమ్మలు కట్టి పోల్స్ ఏర్పాటు చేశారు. లైట్లు వేశారు. దీని వల్ల మెయిన్ రోడ్డు మరింత ఇరుకుగా మారి ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానిక వ్యాపారుల నుంచి వ్యతిరేకత వ్యక్తమైతే వాటిని మళ్లీ తొలగించారు. దీని ఖర్చు అంతా కార్పొరేషన్ భరించింది. ఇలా ప్రజా ధనం వృథా చేశారు. కూటమి ప్రభుత్వం గతంలో జరిగిన పనులపై విచారణ జరిపితే చాలా అక్రమాలు బయటకు వచ్చే అవకాశం ఉంది.



చర్చి సెంటర్‌లో బైపాస్ రోడ్డుపై ఏర్పడిన గుంత

మహిళల ఆర్థికాభివృద్ధితోనే సమాజాభివృద్ధి



కడియం: సర్టిఫికెట్ అందజేస్తున్న దృశ్యం

- కడియం ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్
- పలుచోట్ల లక్‌పతి దీదీ ఫెసిలిటేషన్ ప్రత్యక్ష ప్రసారం

కడియం, ఆగస్టు 25: మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్యప్రసాద్ అన్నారు. ఆదివారం మహారాష్ట్ర జల్‌గావ్ గ్రామంలో లక్షాధికారులైన మహిళా సంఘాల సభ్యులతో ప్రధాని నరేంద్ర మోదీ ముఖాముఖి(లక్‌పతి దీదీ ఫెసిలిటేషన్) నిర్వహించారు. మహిళా సంఘాలు ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు సెర్ప్-డీఆర్‌డీఏ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా దుళ్ల బ్యాంకు ద్వారా మంజూరైన రుణాల చెక్కులను, వీఏవోలకు, మహిళా సంఘాలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కడియం ఉపసర్పంచ్ వెలుగుబంటి నాని, పాటంశెట్టి రాంజీ, గుత్తుల హరిప్రసాద్, ఏపీఎం బి.అప్పలకొండ, సీసీ సింహాచలం, మహిళాసమాఖ్య ప్రతినిధులు కె.వీరవేణి, ఎం.అరుణాచౌదరి పాల్గొన్నారు.

రాజానగరం: మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అనంతరం బ్యాంకు లింకేజీ కింద విడుదలైన రూ.3.40 కోట్ల నగదు చెక్కులతో పాటు ప్రశంసా పత్రాలను సీఆర్పీలకు, లక్పతి దీదీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటిశెట్టి చంటిబాబు, జనసేన మండల కన్వీనర్ వేగిశెట్టి రాజు, సోడసాని శ్రీనివాసరావు, త్రిమూర్తులు, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

బిక్కవోలు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని తిలకించడానికి వచ్చిన డ్వాక్రా మహిళలతో ఏపీవో సుప్రియ మాట్లాడుతూ మండలానికి రూ.3 కోట్ల రుణాలను లకపతి దీదీ ద్వారా అందించాలని లక్ష్యంగా నిర్ణయించారని, 231 మందికి రుణాలు అందిస్తామన్నారు. తీసుకున్న రుణాల ద్వారా వ్యాపారాలు చేసి లక్షాధికారులవ్వాలన్నారు. అనంతరం ముందుగా ఐదుగుర్ని ఎంపిక చేసి ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు బేరా వేణమ్మ, పల్లి శ్రీనివాసరెడ్డి, పాలచర్ల శివప్రసాద్‌చౌదరి, జొన్నల పవన్‌కుమార్, నూతంగి శ్రీను, వీవోలు పాల్గొన్నారు.

సీతానగరం: సీతానగరంలోని స్త్రీశక్తి భవన్‌లో మహిళా సమాఖ్య మండలాధ్యక్షురాలు కస్తూరి ఆధ్వర్యంలో ఏపీఎం మహాలక్ష్మి పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు. 26 స్వయం సహాయక సంఘాల గ్రూపుల్లోని 265 మంది సభ్యులకు రూ3.20 కోట్ల రుణాలను చెక్కుల ద్వారా అందించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ ఈ రుణాలు వ్యవసాయం, వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టి జీవనోపాధిని మెరుగుపరుచుకొని సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో అందించామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయుకులు, కార్యకర్తలు వీరమహిళలు పాల్గొన్నారు.



సీతానగరంలో రుణాలు పంపిణీ చేస్తున్న నాయకులు

పురుషులతో సమానంగా మహిళలు రాణించాలి



ఊలపల్లిలో కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

- ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి
- ఊలపల్లిలో 50 మందికి కుట్టు మిషన్లు పంపిణీ

బిక్కవోలు, ఆగస్టు 25: పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. ఊలపల్లిలో ఆదివారం కోల్ ఇండియా, రోటరీ క్లబ్ సహకారంతో స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 మంది మహిళలకు అధునాతన కుట్టుమిషన్లను ఎస్ఏ ఎఫ్ సీఈవో కోట్ల శివశంకరరావుతో కలసి ఆయన పంపిణీ చేశారు. అలాగే స్థానిక ఉన్నత పాఠశాలలో స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టెమ్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుతున్న కాలాన్ని బట్టి కొత్త డిజైన్లతో దుస్తులు కుట్టాలన్నారు. శివశంకరరావు తన స్వగ్రామానికి చేస్తున్న సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. శివశంకరరావు మాట్లాడుతూ మహిళలు రూ.15 లక్షల విలువైన ఈ మిషన్ల తోపాటు రోటరీ క్లబ్ వారిచ్చే 14 రోజుల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే పాఠశాలలోని రూ.2 లక్షల విలువైన స్టెమ్ ల్యాబ్‌లో సైన్సు, లెక్కలు, సోషల్‌కు సంబంధించిన అన్ని పరికరాలు వుంటాయని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను, సీఈ వోను గ్రామస్థుల తరఫున టీడీపీ నాయకుడు తొండాపు సురేష్‌కుమార్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. కార్యక్రమాల్లో పెద్దాపురం-సామర్లకోట రోటరీ క్లబ్ పూర్వ గవర్నర్ డీవీఆర్ పోషా, చైర్మన్ ఆర్.సుబ్బారావు, సర్పంచ్ బండారు రమ్య, ఎంపీటీసీ శివ, కూటమి నాయకులు ఇందల వీరబాబు, రెడ్డి శ్రీను, దేవానందరెడ్డి, పడాల వెంకటరామారెడ్డి, జొన్నల పవన్‌కుమార్, గేదెల సత్యనారాయణ, బోను సూర్యకుమార్, హెచ్‌ఎం కొవ్వూరి అమ్మిరెడ్డి పాల్గొన్నారు.

హీరో రవితేజ కోలుకోవాలని పూజలు



రాజమహేంద్రవరం కల్చరల్, ఆగస్టు 25: షూటింగ్‌లో జరిగిన ప్రమాదంలో గాయపడిన హీరో రవితేజ త్వరగా కోలుకోవా లని రాజమహేంద్రవరం సిటీ రవితేజ ఫ్యాన్స్ పూ జలు చేశారు. స్థానిక ఆర్ట్స్ కాలేజి ఎదురుగా గల ఆంజనేయ స్వామి ఆలయంలో అభిమాన సంఘ అధ్యక్షుడు డాన్ శీను ఆధ్వర్యంలో రవితేజ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. రవితేజకి జరిగిన చిన్న ప్రమాదాన్ని సోషల్ మీడియాలో ఇక కోలుకోలేరంటూ వచ్చిన వార్తలను ఖండిస్తున్నామన్నారు. ప్రమాదం అనంతరం ఒక సాధారణ సర్జరీతో కోలుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రభాస్ ఫాన్స్ సిటీ ప్రెసిడెంట్ వై.దేవీప్రసాద్, మెగా అభిమాని గుణ్ణం శ్యాంసుందర్, తనూజ్, గోపీచంద్, శ్యామ్, చందు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీనివాస కల్యాణం

అనపర్తి, ఆగస్టు 25: మండలంలోని కుతుకులూరులో రాజమహేంద్రవరానికి చెందిన అమ్మఒడి సేవా తరంగిణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 108 ఉచిత శ్రీనివాస కళ్యాణ మహాయజ్ఞ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం రాత్రి నిర్వహించిన శ్రీనివాస కళ్యాణం వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు విశిష్ట అతిథులుగా విచ్చేసి కల్యాణోత్సవాన్ని తిలకించారు. గ్రామానికి చెందిన వ్యాపారవేత్త ఫులగం తిరుమలరెడ్డి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ గొల్లు హేమతులసి సురేష్ దంపతులతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణం తిలకించారు.


సమాజసేవలో భాగస్వాములవ్వాలి



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాసు

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 25: సమాజసేవలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. 46వ డివిజన్ ఆనంద్‌నగర్ మదర్ థెరిస్సా విగ్రహం వద్ద డివిజన్ టీడీపీ అధ్యక్షుడు మండల రవికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో శ్రీలత ఆసుపత్రి వైద్యులు అనసూరి ప్రియాంక, స్మైల్ ఫస్ట్ దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ డీవీఎస్ కృష్ణ, డాక్టర్ కంచర్ల హరీష్ సేవలందించారు. 200 మందికి వైద్య పరీక్షలు చేశారు.

నేటి నుంచి శ్రీకృష్ణాష్టమి వేడుకలు



దివాన్‌చెరువు, ఆగస్టు 25: దివాన్‌చెరువులో శ్రీరాధాకృష్ణస్వామి ఆలయంలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు సోమవారం నుంచి ప్రారంభమవుతాయని ఆలయ అభివృద్ధి కమిటీ ఆదివారం తెలిపింది. ఐదురోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో మొదటిరోజైన సోమవారం స్వామి, అమ్మవార్లకు పంచామృతాభిషేకం, విశిష్ట పుష్పాలంకరణ, కోలాటం, రాత్రి ఉట్లోత్సవం జరుగుతుందని తెలిపారు. గురువారం రాత్రి శ్రీకృష్ణారుక్మిణీ కళ్యాణం, శుక్రవారం గ్రామోత్సవం జరుగుతుందన్నారు. ఈ ఐదు రోజులూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని చెప్పారు.

మాతృభాష అమ్మలాంటిది

మహారాష్ట్ర తెలుగు మహాసభల్లో మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 25: అమ్మలాంటి మాతృభాష తెలుగు ఔన్నత్యాన్ని భావితరాలకు అందించాలనే సంకల్పంతో తానేలోని తెలుగువారంతా తెలుగు మహాసభలను వైభవంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని మంత్రి కం దుల దుర్గేష్ పేర్కొన్నారు. ఆదివారం ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ ఆఫ్ మహారాష్ట్ర ఆధ్వర్యంలో తానే నగరంలో డాక్టర్ కాశీనాథ్ గణేకర్ ఆడిటోరి యమ్‌లో జరిగిన తెలుగు మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనమెక్కడున్నా తెలుగు భాషను, సంస్కృతీసాం ప్రదాయాలను మర్చిపోకూడదన్నారు. ఇక్కడ తెలుగువారంతా ఒకరికి ఒకరు చేదోడు వాదోడుగా ఉండాలన్నారు. అనంతరం ప్రముఖ సాహితీవేత్త జొన్నవి త్తుల రామలింగేశ్వరరావు, మంత్రి దుర్గేష్‌లను ఘనంగా సత్కరించారు.

లయన్స్ క్లబ్ సంస్కృతి నూతన కార్యవర్గం



లయన్స్ క్లబ్ సంస్కృతి నూతన కార్యవర్గ ఎన్నికల కార్యక్రమం

రాజమహేంద్రవరం కల్చరల్, ఆగస్టు 25: రాజమహేంద్రవరం లయన్స్ క్లబ్ సంస్కృతి నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. గుండువారి వీధిలోని గోదావరి లయన్స్ మల్టీ సర్వీస్ అసోసియేషన్ హాల్లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడిగా రమేష్‌కుమార్, కార్యదర్శిగా శివరామకృష్ణ, కోశాధికారిగా నిప్పన్ మూర్తి, పలువురు సభ్యులు ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణుగోపాలరాయుడు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో గ్రంధి వెంకటేశ్వరరావు, బీవీఎస్ రెడ్డి, సురేష్‌కుమార్, వజ్రపు కోటేశ్వరరావు, బాబు, గోపాలకృష్ణ, జయశ్రీ పాల్గొన్నారు.


బీపీ మండల్ జయంతి

రాజమహేంద్రవరం కల్చరల్ ఆగస్టు 25: బీపీ మండల్ జయంతి సందర్భంగా ఆనం కళాకేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ మేరకు బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు బీసీ,ఎస్సీఎస్టీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో అనసూరి ఆదినారాయణ, గుబ్బల రాంబాబు, మార్గాని చంటిబాబు, రేలంగి శేఖర్, గొల్ల సుబ్బారాయుడు, వి.రాఘవేంద్రయాదవ్, కేశవ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

(రాజమహేంద్రవరం)

శ్యామల	: డబుల్ ఇస్మార్ట్
సూర్యామినీ	: ఏలియన్
సూర్యాప్యాలస్	: డిమోంటీ కాలనీ-2
స్వామి	: డిమోంటీ కాలనీ-2
శివజ్యోతి	: మారుతీనగర్ సుబ్రహ్మణ్యం
అనుశ్రీ(సాయికృష్ణ)	: కమిటీ కుర్రోళ్లు
రాజా	: మారుతీనగర్ సుబ్రహ్మణ్యం
ఊర్వశి	: డబుల్ ఇస్మార్ట్
రంభ	: ఇంద్ర
మేనక	: రేవు, స్త్రీ-2
అప్సర	: మిస్టర్ బచ్చన్
కుమారి	: ఏలియన్, పరాక్రమం
అశోక	: ఆయ్
వీఎస్ మహల్(నామవరం)	: మారుతీనగర్ సుబ్రహ్మణ్యం
మురళీకృష్ణ(ధవళేశ్వరం)	: ఆయ్
వెంకటసూర్య(కడియం)	: తంగలాన్,ఆయ్
సత్యగౌరి (అనపర్తి)	: ---
సూర్యశ్రీ (అనపర్తి)	: ---
ఫార్చ్యూన్ సినిమాస్(రాజానగరం)	: ఆయ్
రామకృష్ణ(కోరుకొండ)	: ---
గీతాసినిమాస్ (సీతానగరం)	: ---
శ్రీనివాస (గోకవరం)	: ---
టీడీ సినీ మ్యాక్స్ (గోకవరం)	: ---
లలితామహల్(రంపచోడవరం)	: ---
నవయుగ(చింతూరు)	: -----





రాజమహేంద్రవరం ఇస్కాన్ మందిరంలో గరుడ వాహనంపై ఊరేగుతున్న రాధాకృష్ణులు

డెంగీ కేసులు 28.. మలేరియా కేసు ఒకటి



జ్వరాలు పెరిగిన మాట వాస్తవమే : డీఎంహెచ్‌వో

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 25 : జిల్లావ్యాప్తంగా జ్వరాలు పెరిగిన మాట వాస్తవమే అని డీఎంహెచ్‌వో డాక్టర్ కె.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.ఈ మేరకు ఆదివారం 'ఆంధ్రజ్యోతి'లో జ్వరమొచ్చింది శీర్షికన ప్రచురితమైన కథనంపై ఆయన స్పందించారు. రాజమహేంద్రవరంసిటీ, రూరల్, గోకవరం, రాజానగరం, అనపర్తి మండలాలతో పాటు కొవ్వూరు, గోపాలపురం మండలాలు, ఇతర మండలాల్లోనూ జ్వరపీడితులు ఉన్నారన్నారు. అన్ని జ్వరకేసులకు మలేరియా, డెంగీ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. దోమల పెరుగుదల నిరోధించే కార్యక్రమాల్లో భాగంగా ఫాగింగ్, యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించడం జరుగుతున్నదన్నారు. జిల్లాలో ఇప్పటి వరకూ 1,65,432 మందికి మలేరియా పరీక్షలు చేయగా కొవ్వూరు డివిజన్ తాళ్లపూడి మండలం అన్నదేవరపేట పీహెచ్‌సీలో ఒక కేసు నమోదైందని తెలిపారు. 1,178 మంది డెంగీ అనుమానితులను పరీక్షించగా 28 కేసులు నమోదయ్యాయన్నారు. వీటిలో రాజమహేంద్రవరం డివిజన్‌లో 13, కొవ్వూరు డివిజన్‌లో 15 కేసులు నమోదయ్యాయని తెలిపారు. నమోదైన అన్ని కేసులకు నివారణ, నియంత్రణ చర్యలు తీసుకుంటున్నామని డాక్టర్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

స్వాగతం కృష్ణా..శరణాగతం కృష్ణా..



కొవ్వూరు పురుషోత్తమ శ్రీరామమందిరంలో చిన్నారుల వేషధారణ

స్వాగతం కృష్ణా.. శరణాగతం కృష్ణా.. అంటూ భక్తజనం కన్నయ్యను కొలుస్తున్నారు.. మా ఇంటికి రావయ్యా కృష్ణయ్యా అంటూ వేడుకుంటున్నారు.. కృష్ణాష్టమి అంటే పిల్లల నుంచి పెద్దల వరకూ అందరికీ సందడే. అటువంటి పండుగ వచ్చేసింది.. ఆనందం తెచ్చేసింది. సోమవారం కృష్ణాష్టమి సందర్భంగా జిల్లావ్యాప్తంగా సందడి నెలకొంది.. ప్రతి ఇంటా చిన్నారులను కృష్ణుడు.. గోపికలుగా అలంకరించుకుని తల్లిదండ్రులు మురిసిపోతున్నారు. ధవళేశ్వరం, దివాన్‌చెరువు, నిడదవోలు, కొవ్వూరు తదితర ప్రాంతాల్లోని కృష్ణుడి ఆలయాల్లోనూ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.. రాజమహేంద్రవరం ఇస్కాన్ మందిరంలో గత వారం రోజులుగా కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా చేస్తున్నారు. ఆదివారం రాధాకృష్ణుల వాహన సేవ, బాలల కూచిపూడి నృత్యాలు, స్వామి పవళింపు సేవ జరిగాయి. ఆర్యాపురం శ్రీకృష్ణ చైతన్య మిషన్ ఆశ్రమం, శ్రీ గౌరంగ రాధాకృష్ణ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శ్రీల త్రిదండి స్వామి భక్తి వైభవ పూరీ గోస్వామి మహరాజ్ ఆశీస్సులతో ఘనంగా జరుగుతున్నాయి. - రాజమహేంద్రవరం కల్చరల్



లఖ్‌పతి దీదీ సన్మానపత్రం అందజేస్తున్న కలెక్టర్ ప్రశాంతి, ఎమ్మెల్యే నల్లమిల్లి

డ్వాక్రా మహిళలకు సన్మానం

రాజమహేంద్రవరం రూరల్, ఆగస్టు 25 : డ్వాక్రా మహిళలకు సుస్థిరమైన జీవనోపాధి కల్పించి.. ఏడాదికి రూ.లక్షపైన మిగులు ఆదాయం కల్పించాలనే ఉద్దేశంతో దీన్ దయాళ్ అంత్యోదయ యోజన పీఎం లఖ్‌పతి దీదీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. కలెక్టరేట్‌లో ఆదివారం జరిగిన అంత్యోదయ యోజన పీఎం లఖ్‌పతిదీదీ కార్యక్రమానికి కలెక్టర్ ప్రశాంతి,అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ప్రధాని మోదీ మహారాష్ట్రలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారని చెప్పారు. లఖ్‌పతి దీదీ కార్యక్రమంలో 517 డ్వాక్రా సంఘాల్లోని మహిళలకు బ్యాంకు రుణాల కింద రూ.57.15 కోట్లు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.లఖ్‌పతిదీదీ సన్మాన్ కార్యక్రమంజిల్లాలో 100 రోజుల ప్రణాళిక కింద 3,330 గ్రూపుల లక్ష్యం కాగా 4475 (134 శాతం) గ్రూపులను గుర్తించినట్టు తెలిపారు. కనీసం ఎస్‌హెచ్‌జీ సంఘం పెట్టుబడి నిధి కింద రెండేళ్లు నిండిన వారు అర్హులని పీడీ మూర్తి తెలిపారు. కడియంలో 31, రాజమహేంద్రవరం రూరల్ 23, నిడదవోలు 27, ఉండ్రాజవరం 24, పెరవలి 29, కోరుకొండ 27, సీతానగరం 26, రాజానగరం 29, కొవ్వూరు 23, తాళ్లపూడి 22, చాగల్లు 25, రంగంపేట 31, బిక్కవోలు 32, అనపర్తి 31, దేవరపల్లి 35, నల్లజర్ల 33 , గోపాలపురం 33, గోకవరం 36 మందికి సన్మాన్ ధ్రువపత్రాలు అందించారు.

నిర్మాణంలో ఉన్న పెట్రోల్ బంక్



కార్పొరేషన్‌కూ.. పెట్రోల్ బంకు

- ఐవోసీ సహకారంతో నిర్మాణం
- ఆదాయం పెంచే దిశగా చర్యలు
- ఈ నెల 31న ప్రారంభించేందుకు సన్నాహాలు

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 25 : చారిత్రాత్మక రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు ఆదాయం పెంచే దిశగా అధికార యంత్రాంగం అడుగులు వేస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సంపదను సృష్టించి ఆదాయం పెంచేయోచనలో యంత్రాంగం కదులుతుంది.దీనిలో భాగంగా కార్పొరేషన్‌కు నెలకు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలపైబడి ఆదాయం సమకూర్చేందుకు కమిషనర్ కేతన్ గార్గ్ అడుగులు వేస్తున్నారు. ఇప్పటి వరకు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు, రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మూడు పెట్రోల్ బంకులను ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు విజయపథంలో నడిపిస్తున్నారు. ఇదే మార్గంలో రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ పయనిస్తోంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ ఈ బంకును ఏర్పాటు చేస్తుంది. రాజమహేంద్రవరం క్వారీసెంటర్ రైతు బజార్ సమీపంలో 48 సెంట్ల కార్పొరేషన్ స్థలంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా బంకు నిర్మాణం చేస్తున్నారు.ఈ మేరకు ఆ కంపెనీ రూ.2 కోట్ల వరకూ పెట్టుబడి పెడుతోంది. ఇప్పటికే నిర్మాణం వేగంగా సాగుతుంది. ఎయిర్‌పోర్టు రోడ్డు నుంచి రాజమహేంద్రవరం వచ్చే మార్గంలో నగరంలో ప్రవేశించాక ప్రధాన కూడలిగా ఉన్న క్వారీసెంటర్‌లో ఈ బంకు నిర్మితమవుతుంది. ఈ బంకు నిర్మాణం పూర్తి చేశాక కార్పొరేషన్‌కు అప్పగిస్తారు. అనంతరం వ్యవహారాలన్నీ కార్పొరేషన్ చూసుకోవాల్సి ఉంటుంది. ఇందులో ఐదు మీటర్ పంపు స్టాండ్స్,4 ఆర్గానిక్ డీజిల్ స్టాండ్స్‌తో పాటు ఎలక్ట్రికల్ రీచార్జ్ బంకు నిర్మిస్తున్నారు.

నెలకు రూ. 18 లక్షల బిల్లు..

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు ఉన్నతాధికారులు మొదలుకొని అన్నివిభాగాల హెచ్‌వోడీలకు కార్లు ఉన్నాయి. అవన్నీ నగరపాలక సంస్థ వాహనాలే. వాటితో పాటు ప్రతిరోజు చెత్త తరలిచేందుకు టిప్పర్లు, వ్యాన్లు, వాటర్ ట్యాంకర్లు, ట్రాక్టర్లు ఇలా అన్ని విభాగాలకు ఉన్న వాహనాల ఆయిల్‌కు నెలకు రూ.18 లక్షల వరకూ ఖర్చవుతుంది.ప్రతి నెల బయట పెట్రోల్ బంకులకు నగరపాలక సంస్థ ఈ బిల్లులను చెల్లిస్తుంది.ఇప్పుడు కార్పొరేషన్ బంక్ పెడుతుండడంతో బిల్లు అంతా ఈ బంకుకే వెళుతోంది. అంతే కాకుండా రద్దీ ప్రాంతం కావడంతో ఈ బంకులో పెద్ద ఎత్తున వ్యాపారం జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే సెంట్రల్ జైలు, పోలీస్ శాఖల పెట్రోల్ బంకులకు రాజమహేంద్రవరంలో మంచి పేరుతెచ్చుకున్నాయి. కార్పొరేషన్ పెట్రోల్ బంకు అంటే క్వాలిటీ ఖచ్చితంగా ఉంటుందనే నమ్మకం వాహనదారుల్లో ఉంటుంది.

నా తొలి ప్రాజెక్టు ఇది..



ఐవోసీఎల్ సహకారంతో క్వారీసెంటర్‌లో అర ఎకరంలో ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకు నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. నేను అనుకున్న ప్రాజెక్టుల్లో మొదటి ప్రాజెక్టు పెట్రోల్ బంకు.. దీని ద్వారా నగరపాలక సంస్థకు ఆదాయం వస్తుంది. ఈ బంకును ఈనెల 31న ప్రారంభించేందుకు పనులు వేగంగా సాగిస్తున్నాం. ఇందులో ఐవోసీఎల్ నిబంధనల ప్రకారం అర్హులైన 11 మందికి ఉద్యోగాలిస్తాం.
- కేతన్ గార్గ్ , కమిషనర్



పాత బైక్ కొంటున్నారా.. తస్మాత్ జాగ్రత్త!

గతంలో రాజమహేంద్రవరంలో ఒక ఫైనాన్స్ కంపెనీలో బైక్‌ను తీసుకున్న వ్యక్తి కొంత కాలం ఆ బైక్ వినియోగించి అదే ఫైనాన్స్ కంపెనీకి తిరిగిచ్చేశాడు. మరొక కొత్త బైక్‌ను అతను కొనుగోలు చేశాడు. అయితే అతను చేసిన పొరపాటు ఏమిటంటే ఫైనాన్స్ కంపెనీకి ఇచ్చిన బైక్ రికార్డు ట్రాన్స్‌ఫర్ విషయంలో ఆ నిర్వాహకుల మాటవిని నిర్లక్ష్యం వహించాడు. కట్ చేస్తే రెండు నెలల తర్వాత ఆ బైక్‌ను వేరొక జిల్లాకు చెందిన వాళ్లు కొనుగోలు చేసుకుని యాక్సిడెంట్ చేశారు. ఆ ప్రమాదంలో ఒకరి కాలువిరిగింది. బైక్ ఆపకుండా పరారవ్వడంతో.. బైక్ నెంబర్ ఆధారంగా అసలు సంబంధంలేని మొదటి యజమానిపై కేసు నమోదైంది. ఈ కేసులో ఫైనాన్స్ కంపెనీ వాళ్లు జారుకోగా మొదటి యజమాని కోర్టు చుట్టూ తిరుగుతున్నాడు. ఇది ఉదాహరణ మాత్రమే ఇలాంటి మతలబులు చాలానే ఉన్నాయి.

ఆన్‌లైన్‌లో రూ.10 వేలకే బైక్ అంటూ పోస్టులు చూస్తుంటారు.. బైక్ కొత్తగా ఉండడంతో ఆశపడతారు.. తీరా ఆ బైక్ కొనుగోలుకు వెళితే ముందు సొమ్ములు ఫోన్ పే చేయమంటాడు.. సొమ్ములు వెళ్లాయా ఆ నెంబర్ ఇక పనిచేయదు.. అంతటితో సరి.. అంతే కాదండోయ్.. ఆన్‌లైన్‌లో పెట్టే బైక్ ఒకటి.. అమ్మే బైక్ మరొకటి.. ఎవరైనా ఆశపడి ఆన్‌లైన్ కొనుగోలు చేశారా ఇక అంతే.. చాసిస్ నెంబర్లు మార్చి దొంగతనం చేసిన వాహనాలు అంటగట్టేస్తున్నారు.. ఇటువంటి మోసాలు కోకొల్లలు.. అందుకే పాత బైక్ కొంటున్నారా! తస్మాత్ జాగ్రత్త..?

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 25 : బైక్ అనేది ప్రస్తుతం నిత్యావసరం.. ఇంట్లో ఒక బైక్.. ఒక స్కూటర్ ఉంటేనే పనవుతుంది. లేదంటే ఇబ్బందే. దీంతో ప్రతి ఒక్కరూ సెకండ్ హ్యాండ్ బైక్‌ల కొనుగోలుపై ఆసక్తి కనబరుస్తున్నారు.. ఎందుకంటే కొత్త బైక్ కొనాలంటే రూ.లక్షపైనే ఖర్చవుతుంది. అదే సెకండ్ హ్యాండ్ బైక్ అయితే రూ. 50 వేల లోపే తేలిపోతుంది. దీంతో చాలా మంది సెకండ్ హ్యాండ్ బైక్‌ల కొనుగోలుపై ఆసక్తి కనబరుస్తున్నారు.ప్రతి రోజూ రాజమహేంద్రవరంలో వేలాది బైక్‌లు అమ్మకాలు జరుగుతాయంటే అతిశయోక్తి కాదేమో. మీరూ సెకండ్ హ్యాండ్ బైక్ కొనాలనుకుంటున్నారా తస్మాత్ జాగ్రత్త.. ఏమైనా జరగొచ్చు..?

చూసుకుని కొనకపోతే ముప్పే

- మహానగరంలో మాయగాళ్లు
- బైక్‌ల అమ్మకాల్లో బోలెడు మోసాలు
- చాసిస్ నెంబర్లు మార్చేస్తున్న వైనం
- పట్టుకోలేని రవాణా శాఖాధికారులు
- సీబుక్‌లు మార్చకుండా అమ్మకాలు
- బుక్కయిపోతున్న అసలు యజమాని
- ఆన్‌లైన్ చలానా.. కేసులూ వారికే
- నగరంలో వందలాది షోరూమ్‌లు
- ప్రతి రోజూ వందలాది బైక్‌ల అమ్మకాలు
- మోసపోతున్న జనం
- అయినా పట్టించుకోని అధికారగణం

నగరంలో వందలాది షోరూమ్‌లు..

రాజమహేంద్రవరంలో సెకండ్ హ్యాండ్ కార్లు, బైక్‌ల వాహన షోరూమ్‌లు వందలాదిగా ఉంటాయి. మార్కెట్‌లోకి వచ్చిన కొత్త బైక్ రెండు రోజుల్లోనే సెకండ్ హ్యాండ్ షోరూమ్‌లలో దర్శనమిస్తోంది.ఈ షోరూమ్ లలో దొరకని బైక్ అంటూ ఏమీ ఉండదు. ఏ రకం కావాలన్నా ఎంత పాతదైనా ఇట్టే దొరికేస్తుంది. ఈ షోరూమ్‌లకు వెళితే ఏ బైక్ కావాలని అడగరు. ఎంత ధరలో బైక్ కావాలని మాత్రమే అడుగుతారు. రూ.10 వేలలోపు కావాలంటే రికార్డులు లేని బైక్‌లు చూపిస్తారు. రికార్డు అంతా సక్రమంగా ఉన్న బైక్ తీసుకుంటే ఆ బైక్ పార్టులు మార్చేసి విక్రయిస్తుంటారు. ఇదంతా పెద్ద మాయాజాలం. అయినా రవాణా శాఖాధికారులు.. పోలీ సులు అటు వైపు కన్నెత్తి చూడరు. వాణిజ్య పన్నుల శాఖ అధికారులు పట్టించుకోరు. దీంతో ఆ వ్యాపారం మూడు మోసాలు.. ఆరు దొంగబైక్‌లగా సాగిపోతోంది. ఇకనైనా అధికారులు రాజమహేంద్రవరంలో సెకండ్ హ్యాండ్ బైక్‌ల మార్కెట్‌పై ఒక కన్నేసి ఉంచాలి.

బైక్ కొనుగోలులో అశ్రద్ధ వద్దు

సెకండ్ హ్యాండ్ బైక్‌లు, స్కూటీలను కొనుగోలు చేసే వారు ప్రస్తుతం ఇబ్బందుల్లో పడుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన బైక్‌లు కొన్ని ఫైనాన్స్ కంపెనీలకు వస్తున్నాయి. ఆయా కంపెనీలకు వెళ్లి బైక్‌లను కొనుగోలు చేసుకునేటప్పుడు వాటి ట్రాక్ రికార్డు పరిశీలించకుండా కొనుగోలు చేసుకుంటే నష్టపోయేది వినియోగదారుడే. ఆన్‌లైన్ చలానా ఎలా ఉంది.. గతంలో ఆ బైక్ వాడిని వ్యక్తి నుంచి సదరు ఫైనాన్స్ కంపెనీకి సీ బుక్‌ట్రాన్స్‌ఫర్ అయ్యిందా..లేదా? బైక్, స్కూటీలు యాక్సిడెంట్ లోనివా,లేక కండిషన్‌తో ఉన్నాయా.. ఆ బైక్‌పై కేసు ఏమైనా ఉందా లేదా అనేది తెలుసుకోవడం ప్రధానం. ఇదంతా కాదు సీబుక్ ట్రాన్స్‌ఫర్ అయితేనే బైక్ కొనుగోలు చేసుకోవడం మంచిది. ఏ మాత్రం అశ్రద్ధ చేశామా మన మెడకూ చుట్టుకునే ప్రమాదం ఉంది.

సీ బుక్ మార్చుకోలేదు.. చిక్కుల్లో పడ్డా..



నగరంలో ఒక ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీకి నా బైక్‌ను 2020లో అమ్మేశా. ఆ బైక్ సీబుక్ ట్రాన్స్‌ఫర్ పెద్ద సమస్య కాదని ఫైనాన్స్ కంపెనీ నిర్వాహకులు రికార్డు తీసుకుని నన్ను పంపించివేశారు. ఏడాది గడిచాక పార్వతీపురం నుంచి పోలీసులు వచ్చి నా బైక్‌తో ఒక వ్యక్తిని గుద్దేశారని స్టేషన్‌కు రావాలని చెప్పారు. నాకేం అర్థం కాలేదు. పార్వతీపురంలో నేను యాక్సి డెంట్ చేయడమేంటో అర్థం కాలేదు. అక్కడకు వెళ్లాక నేను అమ్మేసిన బైక్‌తో ఎవరో గుద్దేశారని తెలిసింది. ఆ బైక్‌కు నాకు సంబంధం లేదని చెప్పినా పోలీసులు వినలేదు. సంబంధంలేని కేసులో ఇరుక్కుని కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చింది.
- జె.అరుణ్‌కుమార్, రాజమహేంద్రవరం

అన్ని పక్కాగా చూసుకోవాలి..



ప్రజలు పాత వాహనాలు కొనుగోలు చేసేటప్పుడు అన్ని పక్కాగా చూసుకోవాలి.చాసిస్ నెంబర్ల సమస్య ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వాహనాల్లో ఉంటుంది. ఇతర రాష్ట్రాల వాహనాలకు మనం రిజిస్ట్రేషన్ చేసేది ఉండదు. ఎన్‌వోసీ తీసుకుని బదిలీ చేసుకుంటారు. ఇదంతా ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది. సెకండ్ హ్యాండ్ వాహనాలు కొనుగోలు చేసేటప్పుడు దానికి సంబంధించిన టెక్నీషియన్ ,అన్ని తెలిసిన మెకానిక్‌లను తీసుకుని వెళితే ఇబ్బంది ఉండదు. ఆన్‌లైన్ యాప్‌లలో చూసి నమ్మకూడదు. పాత వాహనాలు కొనుగోలు చేసేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. లేదంటే తెలిసి తెలిసి ప్రమాదంలో పడినట్టే.
- కేఎస్‌ఎంవీ కృష్ణారావు, జిల్లా రవాణా అధికారి

ఆన్‌లైన్‌లో మెరిపించి.. ముంచేసి..

ఇటీవల కాలంలో అన్ని వస్తువులు ఆన్‌లైన్‌లోనే కొనుగోలు చేయడం పరిపాటిగా మారింది. గతంలో బయట మార్కెట్‌లో దొరకని వాటిని మాత్రమే ఆన్‌లైన్ యాప్‌లో బుక్ చేసుకుని కొనుగోలు చేసుకునేవారు కానీ ఇప్పుడు అన్ని ఆన్‌లైన్‌లోనే కొనుగోళ్లు చేస్తున్నారు. సరిగ్గా ఇప్పుడు కార్లు, బైక్‌లు, స్కూటీలు, వంటివి కూడా ఆన్‌లైన్‌లో చూసుకుని కొనుగోలుకు ఆన్‌లైన్‌లోనే చాటింగ్ మెస్సెజ్‌తో బేరాలు ఆడుతున్నారు.వాస్తవానికి వాటిని స్వయంగా చూశాక మాత్రమే టెస్ట్‌డ్రైవ్ చేసి బేరాలు ఆడాలి కాని ఇక్కడ కొనుగోలు చేసే వారి ఆసక్తిని బట్టి ఆన్‌లైన్ యాప్‌లో రూ.లక్ష విలువ చేసే బైక్, స్కూటీలను కేవలం రూ.20 వేలకు పెట్టడం, కార్లను సైతం రూ.40 వేల నుంచి రూ.80 వేల మధ్యలో మంచి రంగుతో మెరిసిపోతున్నవాటి ఫొటోలను పోస్టు చేయడంతో వెనకముందు చూడకుండా ఆసక్తి కనబరుస్తున్నారు. తక్కువ ధరకు వస్తుందని ఫోన్ చేశామా మీకు కావాలంటే అడ్వాన్సు పేచేయాలని.. లేకుండా మీరు రానవసరంలేదు. ట్రాన్స్‌పోర్టు చార్జీలతో పాటు తమకు అమౌంట్ ఫోన్‌పే చేస్తే పంపించేస్తామని నమ్మబలికి వేలాది రూపాయాలు నొక్కేస్తున్నారు. ఇటువంటి సంఘటనలు అనునిత్యం జరుగుతూనే ఉన్నాయి. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆన్‌లైన్ యాప్‌లలో కొన్ని ఉపయోగపడేవి ఉన్నాయి. కొన్ని నష్టం కలిగించేవి ఉన్నాయి.ప్రతిదానిని నిశితంగా పరిశీలించాకే నిర్ణయం తీసుకోవాలి. లేదంటే డబ్బులు పోయిన తరు వాత గగ్గోలు పెట్టినా ఉపయోగం ఉండదు .



చాసిస్ నెంబర్లు మార్చేస్తున్నారు..

బైక్‌లు,స్కూటీలు,కార్లకు అతిముఖ్యమైనది చాసిస్ నెంబరు. బండి నెంబరు ప్లేట్లు ఎన్ని మార్చినా గతంలో చాసిస్ నెంబర్ల ఆధారంగానే ఆ బండి సమాచారాన్ని ఆర్‌టీవో శాఖ తెలిపేది. కానీ ఇటీవల చాలా ఘోరాలు జరుగుతున్నాయి.బైక్‌లు, స్కూటీలు,కార్లు చాసిస్ నెంబర్లు మార్చేసే ముఠాలు వచ్చేశాయి.ఈ ముఠాలు చాలా సూనాయాశంగా చాసిస్ నెంబర్లు మార్చేస్తున్నాయి. అంటే దొంగబైక్‌లను తీసుకువచ్చి వినియోగంలో లేని పాత బైక్‌లు, కార్లు చాసిస్ నెంబర్లు వేసి.. నెంబరు ప్లేట్లు మా ర్చేసి చలామణి చేస్తున్నారు. ఈ తరహా వ్యాపారం జరుగుతుంది.ఈ వాహనాలను గుర్తుపట్టడం అధికారుల వల్ల కూడా కాదు. ఇతర రాష్ట్రాల్లో దొంగలు కొట్టేసిన కార్లను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువచ్చి వాటి చాసిస్ నెంబరు..ఇక్కడ రిజిస్ట్రేషన్ నెంబర్లు తగి లించి అమ్మేయడం చేస్తున్నారు. ఈ విషయంలో వాహనదారులు అప్రమత్తంగా లేకపోతే నష్టపోవడంతో కేసు లు ఎదుర్కొనాల్సి వస్తోంది.

చిన్నమ్మ.. పెద్ద మనసు



చిన్నమ్మ పెద్ద మనసు చాటుకుంది.. ఒక మహిళను కాపాడింది.. రాజానగరం గైట్ కళాశాల వద్ద ఆదివారం ఉదయం ఒక మహిళ రోడ్డు ప్రమాదానికి గురైంది.. చుట్టూ జనం చేరారు. ఆ సమయంలో అటుగా వెళుతున్న రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి (చిన్నమ్మ) ఆమెను పరిశీలించారు. వెంటనే కాన్వాయ్ ఆపి దిగి పరుగున బాధితురాలి వద్దకు వెళ్లారు.. కంగారుపడకమ్మా అంటూ ధైర్యం చెప్పారు.. ఒక ప్రైవేట్ వాహనంలో దగ్గరలో ఉన్న జీఎస్ఎల్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య సేవలందించాలని ఫోన్ చేసి వైద్యులను ఆదేశించారు. ఆమె బాగానే ఉందని కాసేపటికి వైద్యులు తెలియజేయడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఆమె వెంట రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఉన్నారు. - రాజానగరం



పెండ్యాల రైతు సేవాకేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న జేసీ చినరాముడు

11 నుంచి ఇసుక సరఫరా : జేసీ

నిడదవోలు, ఆగస్టు 25 : ఉచిత ఇసుక రవాణాకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని జేసీ ఎస్.చినరాముడు తెలిపారు. నిడదవోలు మండలం పెండ్యాల, పందలపర్రు ఇసుక ర్యాంపులకు సంబంధించి స్లాట్ల కేటాయింపు ప్రక్రియను ఆదివారం రైతు సేవా కేంద్రం వద్ద పరిశీలించి మాట్లాడారు. పారదర్శకంగా స్లాట్ నమోదు చేసి ఇసుక పాలసీ విధానం సజావుగా సాగేలా చూడాలన్నారు. జిల్లాలో రవాణా శాఖ అధికారులు గుర్తించిన 134 రిజిస్ట్రేషన్ వాహనాల ద్వారా ఇసుక సరఫరా చేస్తామన్నారు. ప్రతిరోజు పెండ్యాల ర్యాంపునకు 150 వాహనాలు, పందలపర్రు ర్యాంపులో 125 వాహనాలకు స్లాట్లు ఎలాట్ చేయడం జరుగుతుందన్నారు.క్షేత్రస్థాయిలో వ్యక్తిగతంగా పరిశీలించిన ట్రక్‌సీట్ వివరాలతో క్రాస్ చెక్ చేయడం జరుగుతుందన్నారు. సెప్టెంబరు 11వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను అనుసరించి ఇసుక పంపిణీ విధానం ఉంటుందన్నారు. అక్టోబరు 15 తరువాత మరిన్ని ఇసుక పాయింట్లను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఆయన వెంట కొవ్వూరు ఇన్‌చార్జ్ ఆర్డీవో ఆర్.కృష్ణ నాయక్, తహశీల్దార్ బి.నాగరాజు నాయక్ తదితరులు ఉన్నారు.

నేడు పీజీఆర్ఎస్ రద్దు : కలెక్టర్

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 25 : కలెక్టరేట్‌లో సోమవారం ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం నిర్వహించడంలేదని కలెక్టర్ పి . ప్రశాంతి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సెలవు దినం కావడంతో సోమవారం నిలిపివేశామన్నారు. జిల్లా,డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లోనూ జరగదన్నారు.ప్రజలందరు ఈ విషయాన్ని గమనించాలన్నారు. అర్జీలు చేసుకునేందుకు సోమవారం కార్యాలయానికి రావొద్దని సూచించారు.

కాపాడమ్మా.. కోటసత్తెమ్మ



నిడదవోలు, ఆగస్టు 25 : నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం కోట సత్తెమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఎక్కడెక్కడి నుంచో భక్తులు తరలి వచ్చి అమ్మవారికి పూజలు చేశారు. అమ్మ వారికి ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై ధూపహారతి,నిత్యార్చన, లలితా పారాయణం, సహస్రనామ కుంకుమ పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవారికి క్షీర నివేదన,మహానివేదన చేశారు.ప్రత్యేక పూల అలంకరణలో ఉన్న అమ్మవారిని భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం అమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో పలు జిల్లాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కళకళ లాడింది.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఆదివారం అమ్మవారికి మొత్తం రూ.75,567 ఆదాయం లభించినట్టు ఆలయ సహాయ కమిషనర్ వి.హరి సూర్య ప్రకాష్, చైర్మన్ దేవులపల్లి రవి శంకర్ తెలిపారు.

మాతృభాష అమ్మలాంటిది

మహారాష్ట్ర తెలుగు మహాసభల్లో మంత్రి దుర్గేష్



మంత్రి దుర్గేష్‌ను సత్కరిస్తున్న తెలుగు అసోసియేషన్ ఆఫ్ మహారాష్ట్ర

నిడదవోలు, ఆగస్టు 25: అమ్మలాంటి మాతృభాష తెలుగు ఔన్నత్యాన్ని భావితరాలకు అందించాలనే సంకల్పంతో తానేలోని తెలుగువారంతా తెలుగు మహాసభలను వైభవంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఆదివారం ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ ఆఫ్ మహారాష్ట్ర ఆధ్వర్యంలో తానే నగరంలో డాక్టర్ కాశీనాథ్ గణేకర్ ఆడిటోరియమ్‌లో జరిగిన తెలుగు మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనమెక్కడున్నా తెలుగు భాషను, సంస్కృతీసాంప్రదాయాలను మర్చిపోకూడదన్నారు. ఇక్కడ తెలుగువారంతా ఒకరికి ఒకరు చేదోడు వాదోడుగా ఉండాలన్నారు. అనంతరం ప్రముఖ సాహితీవేత్త జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, మంత్రి దుర్గేష్‌లను ఘనంగా సత్కరించారు.

టీడీపీ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు



కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందజేసిన మాజీ ఎమ్మెల్యే శేషారావు

ఉండ్రాజవరం, ఆగస్టు 25: టీడీపీ యాప్ ద్వారా ఎన్నికల సమయంలో పార్టీకి సంబందించిన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో చేసిన కృషి ప్రశంశనీయమని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు అన్నారు. ఎన్నికల సమయంలో యాప్ ద్వారా ప్రజలకు పార్టీ అంశాలను చేరవేయడంలో నియోజకవర్గంలో ఎక్కువ పాయింట్లు పొందిన పార్టీ శ్రేణులకు పార్టీ అధినేత చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ పంపిన ప్రశంసాపత్రాలను ఆదివారం వేలివెన్నులో శేషారావు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి సేవ చేసిన వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. నిడదవోలు మండలం నుంచి కొప్పుల నాగశ్రీనివాస్, గద్దె హనుమాన్ చౌదరి, నేదునూరి గీతాలక్ష్మి, కాకర్ల వెంకటరామకృష్ణ, ఉండ్రాజవరం మండలం నుంచి శిరిగిన బాబీరమేష్, పెరవలి మండల నుంచి అబ్బిశెట్టి సత్తిరాజు, నల్లాకుల వెంకటశ్రీనివాస్, అబ్బిశెట్టి సతీష్, పాలా వెంకన్న, నల్లాకుల గణపతి, మంగం రామారావులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉమా చోడేశ్వరస్వామికి లక్ష బిళ్వార్చన



చోడేశ్వరస్వామికి అభిషేకాలు చేస్తున్న పండితులు

కొవ్వూరు, ఆగస్టు 25: కొవ్వూరులోని పాతవూరులో శ్రీ ఉమా చోడేశ్వరస్వామికి లక్ష బిళ్వార్చన నిర్వహించారు. ఆదివారం పట్టణానికి చెందిన కేసి రాజు వెంకటకృష్ణ కౌశిక్, ఐశ్వర్య, కేసి రాజు రవి నాగరాజ శ్రీనివాస్, శిరీష దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతిపూజ, ఏకాదశ రుద్రాభిషేకాలు, రుద్రహోమం, అమ్మవారికి కుంకుమ పూజలు, స్వామికి బిళ్వార్చన చేశారు. అనంతరం నీరాజనమంత్ర పుష్పాలు సమర్పించారు. కార్యక్రమంలో కలిగొట్ల కృష్ణారావు, వాడ్రేవు సాయికామరాజు, వెలమకన్ను రామబ్రహ్మం, తిప్పాబొట్ల సుబ్రహ్మణ్యశాస్త్రి, బల్లమూడి సత్యనారాయణమూర్తి, గంపా కృష్ణారావు పాల్గొన్నారు.

శ్రీకృష్ణాష్టమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

ఉండ్రాజవరం, ఆగస్టు 25: మండలంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పలు గ్రామాల్లో కృష్ణుడి ఆలయాలను ముస్తాబు చేసారు. కాల్ధరి గ్రామంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ వేడుకలకు మంత్రి కందుల దుర్గేష్, మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు విచ్చేయనున్నట్టు చెప్పారు.

పిల్లలకు భగవద్గీతను బోధించాలి



ప్రశంసాపత్రాలు అందుకున్న బాలబాలికలతో విబుధ వామన మహారాజు

కొవ్వూరు, ఆగస్టు 25: చిన్నతనం నుంచి పిల్లలకు శ్రీకృష్ణుని జీవిత చరిత్ర, భగవద్గీతను బోధించాలని, సంస్కారాలు నేర్పవలసిన బాధ్యత తలిదండ్రులపై ఉందని శ్రీరామానంద గౌడీయామఠ స్వామిజీ త్రిదండి శ్రీమద్భక్తి విబుధ వామన మహారాజు అన్నారు. ఆదివారం కొవ్వూరు పురుషోత్తమ శ్రీరామ మందిరంలో ఐదేళ్లలోపు బాలబాలికలకు సంస్కార భారతి ఆధ్వర్యంలో కృష్ణుని వేషధారణ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆంధ్రగీర్వాణ విద్యాపీఠం ప్రిన్సిపాల్ గౌరీశంకర్, సంస్కార భారతి రాష్ట్ర కార్యాధ్యక్షుడు టీఎస్‌వీ రమణమూర్తి, బీజేపీ మహిళా మోర్చ రాష్ట్ర కార్యదర్శి తాడిమళ్ల విజయవాణి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల పరామర్శ

తాళ్లపూడి, ఆగస్టు 25: ఎస్సీ వర్గీకరణ ఉద్యమ సమయంలో అశువులు బాసిన వ్యక్తి కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదివారం పరామర్శించారు. మండలంలోని మలకపల్లిలో ఎమ్మార్పీఎస్ నాయకుడు సిర్రా నాగేశ్వరరావు ఎస్సీ వర్గీకరణ ఉద్యమ సమయంలో మృతిచెందారు. సుప్రీంకోర్టు.. రాష్ట్రాలకు వర్గీకరణ చేసుకునే వెసులుబాటు కలిపించిన నేపథ్యంలో నాగేశ్వరరావు భార్య సిర్రా సుబ్బలక్ష్మిని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గెడ్డం వినోద్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నాయకులు పరామర్శించి, ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బయ్యారపు రాజేశ్వరం, తనగల శేఖర్, తమ్మిన లక్ష్మి, ముప్పిడి డేనియల్, తిరుపతిరావు, గెడ్డం విజయభాస్కరరావు, ఘనశాల ఆకాశ్, గెడ్డం దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

భజన సమాజానికి ఆర్థిక సాయం



నల్లజర్ల, ఆగస్టు 25: మండలంలోని జగన్నాథపురం శ్రీ సీతారామ భజన సమాజానికికి నల్లజర్ల ఓఎన్జీసీ విశ్రాంత ఉద్యోగి బుడిగిన బాలకృష్ణ దంపతులు తమ మనవరాలు పుట్టినరోజు సందర్భంగా హార్మోణియం నిమిత్తం రూ.46 వేలు అందజేశారు. ఆదివారం వారింట్లో 108సార్లు హనుమన్ చాలీసీ పారాయణం చేశారు. కార్యక్రమంలో షైనం వెంకట బ్రహ్మయ్య, పద్మజ, సవలం రామకృష్ణ, పాము నాగదుర్గ,రాజు పాల్గొన్నారు.

పేకాడుతున్న నలుగురి అరెస్టు

కొవ్వూరు, ఆగస్టు 25: పేకాట శిబిరంపై దాడిచేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు సీఐ వి.విశ్వం తెలిపారు. ఆదివారం కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామశివారులో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో పోలీసులు దాడిచేశారు. ఈ దాడిలో నలుగురిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.20 వేల నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు సీఐ చెప్పారు.

28న ఉచిత మెగా వైద్య శిబిరం

కొవ్వూరు, ఆగస్టు 25: ఈ నెల 28న కొవ్వూరు సంస్కృత కళాశాలలో స్టేట్ పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు మడిచర్ల రామచంద్రరావు తెలిపారు. ఈ శిబిరంలో షుగరు, బీపీ, దంత, నేత్ర, ఈసీజీ పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. పెన్షనర్స్, ఫ్యామిలీ పెన్షనర్స్, ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నవారు, ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రజాధనం..రాళ్లపాలు!



రాజమహేంద్రవరం పుష్కరాల రేవులో నాణ్యతలేని రాళ్లు

- నగరంలోని ప్రధాన కూడళ్లలో రాళ్లు పేర్చిన గత ప్రభుత్వం
- ఏడాదికే కుంగిపాటు.. ఎగుడుదిగుడుగా మారిన వైనం
- పైకి లేచిపోయి ప్రమాదకరంగా మారుతున్న రాళ్లు
- పనుల్లో నాణ్యతాలోపం.. అనాలోచిత నిర్ణయాలు
- కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 25: రాజమహేంద్రవరాన్ని రోమ్ నగరాన్ని తలదన్నే విధంగా హిస్టారికల్‌గా మార్చాలనే ఆలోచనతో గత ప్రభుత్వం చేసిన ప్రయత్నం బెడిసి కొట్టింది. ఈ రాళ్లారప్పలు పేర్చుతున్నప్పుడే ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. అయినా ఎవ్వరేమనుకుంటే నాకేంటి అన్నట్టుగా మాజీ ఎంపీ చేసిన నిర్వాహకం ఇప్పుడు కనిపిస్తోంది. ఒక బైక్ గాని, కారు గాని వెళ్లినప్పుడు కిందకు కుంగి పైకి లేస్తుంటే అప్పుడు తెలుస్తుంది కూడళ్లలో వేసిన రాళ్లు కుంగిపోయాయని. రాజమహేంద్రవరంలో పుష్కరాలరేవు, దేవిచౌక్‌తో పాటు కొన్ని ముఖ్యమైన కూడళ్లలో రాళ్లను పేర్చారు. వాటికి సుమారు రూ.2 కోట్లు ఖర్చుచేశారు. అవి నిర్మించి ఏడాదయ్యిందంతే అప్పుడే అవి కుంగిపోయాయి. వర్షం పడినప్పుడు వాటిల్లో నీరు చేరుతుంది. దీంతో ఆ కూడళ్లలలో సాధించిందేంటో అర్థం కాని పరిస్థితి. ఈ కూడళ్లలో గతంలో వర్షం పడితే రహదారుల గుండా నీరు పారుతున్నప్పుడు ఎటువంటి అడ్డంకులు ఉండేవి కావు, దీంతో నీరు పల్లానికి వెళ్లి డ్రైనేజీలోకి చేరేది. ఇప్పుడు రాళ్లపేర్చిన కూడళ్లకు వెలుపల నీరు నిలిచిపోతోంది. చెత్త మొత్తం రాళ్ల మధ్య నిలిచిపోయి సిల్ట్ వుండిపోతుంది. చరిత్ర సంగతి దేవుడేరుగు రాళ్లలో పేరుకుపోతున్న సిల్ట్‌ను తీయడం కష్టంగా మారింది. దీంతో అందులోనే ఎండిపోయి ధూళిగా మారుతుంది. కోట్లు ఖర్చుచేసి నిర్మించిన రాళ్ల కూడళ్లు నాణ్యత లేమితో ఏడాదికే పాడైపోయి పూర్తిగా కుంగిపోయి ఎగుడుదిగుడుగా మారి ఇబ్బందులు కలిగిస్తున్నాయి. రాళ్ల మధ్యన వేసిన నాణ్యతలేని సిమ్మెంట్ వదిలేసి రాళ్లు ఊగిసలాడుతున్నాయి.

రహదారులు గుంతల మయం

రాజమహేంద్రవరంలో కొన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో రహదారులు గుంతలమయంగా మారాయి. నిర్మించి కనీసం ఏడాదిన్నర కూడా కాకుండానే పాడైపోవడం విమర్శలకు తావిస్తోంది. నగరపాలక సంస్థ సాధారణ నిధులతో తారు, సీసీ రోడ్లు నిర్మించారు. అయితే రహదారుల్లో అప్పుడే గుంతలు పడ్డాయి. వాహనాదారులు వెళ్లినప్పుడు చాలా ఇబ్బం దులు ఎదురౌతున్నాయి. కొంతమంది బైక్‌లు అదుపుతప్పి ప్రమాదాల బా రిన పడుతున్నారు. గుంతలు పడిన రోడ్ల నాణ్యతపై అనుమా





పుష్కరాల రేవు ఫుట్‌పాత్‌పై లేచిన రాళ్లు

నాలు వ్యక్తమౌతున్నాయి. క్వాలిటీ కంట్రోల్ తనిఖీలు చే శాక గాని వాటి బిల్లులు మంజూరు కావు అటువంటిది బిల్లులు మంజూరవ్వడంతో నాణ్యతా తనిఖీలు చేసిన వారు నాణ్యత లేమిని పరిశీలించడ లేదా అనే విమర్శలు వ్యక్తమౌతున్నాయి. నగరంలో సిటీ హస్పిటల్ సెంటర్ చర్చి సమీపంలోను, కంబాలచెరువు దండిమార్చ్ విగ్రహాలు ఎదురుగా స్వతంత్ర రోడ్డులోను, సీతంపేట అన్నపూర్ణ హాస్పిటల్ నుంచి కంబాలచెరువు వెళ్లే రోడ్డు, కోరుకొండ రోడ్డు, క్వారీ రోడ్డు గుంతలమయంగా మారాయి. బైపాస్ రోడ్డులో చర్చి సిగ్నెల్ పాయింట్ నుంచి అజాద్ చౌక్ రోడ్డు ఇరువైపుల బాగా పాడైపోయియి. ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనా పనులు చేపట్టలేదు .

కార్పొరేషన్ నిధులతోనే 80 శాతం పనులు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు రూ.125 కోట్ల ప్రత్యేక నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని గతంలో వైసీపీ ప్రజాప్రతినిధులు డంకా భజాయించారు. తీరా యాక్షన్‌లోకి వెళితే రూ.18 కోట్లు మాత్రమే వచ్చినట్టు తెలిసింది. మిగిలినదంతా నగరపాలక సంస్థ సాధారణ నిధులతో చేసినవే. ప్రత్యేకనిధులు విషయం ఎలా ఉన్నా 80శాతం పనులు కార్పొరేషన్ నిధులతోనే సాగాయి. ఇప్పుడు ఆయా పనుల డొల్లతనం బయటపడుతోంది. రాజమహేంద్రవరం మెయిన్‌రోడ్డులో సెంటర్ లైటింగ్‌కు భూమిలో కాంక్రీటు దిమ్మలు కట్టి పోల్స్ ఏర్పాటు చేశారు. లైట్లు వేశారు. దీని వల్ల మెయిన్ రోడ్డు మరింత ఇరుకుగా మారి ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానిక వ్యాపారుల నుంచి వ్యతిరేకత వ్యక్తమైతే వాటిని మళ్లీ తొలగించారు. దీని ఖర్చు అంతా కార్పొరేషన్ భరించింది. ఇలా ప్రజా ధనం వృథా చేశారు. కూటమి ప్రభుత్వం గతంలో జరిగిన పనులపై విచారణ జరిపితే చాలా అక్రమాలు బయటకు వచ్చే అవకాశం ఉంది.



చర్చి సెంటర్ బైపాస్ రోడ్డుపై ఏర్పడిన గుంత

ఆర్యవైశ్యుల్లో పేదలను ఆదుకునేందుకు ప్రణాళిక



సమావేశంలో మాట్లాడుతున్న రామసత్యనారాయణ

- ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు రామసత్యనారాయణ

దేవరపల్లి, ఆగస్టు 25: ఆర్యవైశ్యులంతా ఐకమత్యంగా ఉండాలని ఆర్యవైశ్యుల్లో పేదవారిని ఆదుకోవడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామసత్యనారాయణ అన్నారు. దేవరపల్లిలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ సంఘం ప్రథమ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు వెలగా శ్రీరామమూర్తి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామసత్యనారాయణ మాట్లాడుతూ అమరావతిలో పొట్టిశ్రీరాములు విగ్రహం ఏర్పాటుతో పాటు స్మృతివనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరాలన్నారు. ఆర్యవైశ్యుల్లో పేదలకు వడ్డీలేని రుణాలు ప్రభుత్వం అందించాలన్నారు. గ్రామాల్లో మహాత్మగాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలు అందిస్తామన్నారు. జిల్లా అధ్యక్షులు వెలగా శ్రీరామమూర్తి మాట్లాడుతూ దేశస్వాతంత్ర్య కోసం మహాత్మ గాంధీ, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు కృషి చేశారన్నారు. మండలాధ్యక్షుల్ని నియమిస్తామన్నారు. సమావేశంలో ముందుగా వాసవీమాత చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహాసభ నాయకులు చిట్టూరి కాశీవిశ్వ నాథం, నుదుమాటి శ్రీనివాసరావు, నారాయణ విశ్వేశ్వరరావు, జల్లేపల్లి శివాజీ, వి.సత్యనారాయణ, తీగల బలరామయ్య శ్రీకాకుళపు కాశీకృష్ణ, సుతాపల్లి రామారావు, వెలగా సాంబశివరావు, చలంచర్ల హరిబాబు, కొత్తగుండి బాబూరావు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధితోనే సమాజాభివృద్ధి

- కడియం ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్
- పలుచోట్ల లఖ్‌పతి దిదీ ఫెసిలిటేషన్ ప్రత్యక్ష ప్రసారం

కడియం, ఆగస్టు 25: మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్యప్రసాద్ అన్నారు. ఆదివారం మహారాష్ట్ర జల్‌గావ్ గ్రామంలో లక్షాధికారులైన మహిళా సంఘాల సభ్యులతో ప్రధాని నరేంద్ర మోదీ ముఖాముఖి(లఖ్‌పతి దీదీ ఫెసిలిటేషన్) నిర్వహించారు. మహిళా సంఘాలు ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు సెర్ప్-డీఆర్‌డీఏ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా దుళ్ల బ్యాంకు ద్వారా మంజూరైన రుణాల చెక్కులను, వీఏవోలకు, మహిళా సంఘాలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కడియం ఉపసర్పంచ్ వెలుగుబంటి నాని, పాటంశెట్టి రాంజీ, గుత్తుల హరిప్రసాద్, ఏపీఎం బి.అప్పలకొండ, సీసీ సింహాచలం, మహిళాసమాఖ్య ప్రతినిధులు కె.వీరవేణి, ఎం.అరుణాచౌదరి పాల్గొన్నారు.

రాజానగరం: మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అనంతరం బ్యాంకు లింకేజీ కింద విడుదలైన రూ.3.40 కోట్ల నగదు చెక్కులతో పాటు ప్రశంసా పత్రాలను



సీతానగరంలో రుణాలు పంపిణీ చేస్తున్న నాయకులు



కడియం: సర్టిఫికెట్ అందజేస్తున్న దృశ్యం

సీఆర్పీలకు, లక్పతి దీదీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటిశెట్టి చంటిబాబు, జనసేన మండల కన్వీనర్ వేగిశెట్టి రాజు, సోడసాని శ్రీనివాసరావు, త్రిమూర్తులు, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

బిక్కవోలు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని తిలకించడానికి వచ్చిన డ్వాక్రా మహిళలతో ఏపీవో సుప్రియ మాట్లాడుతూ మండలానికి రూ.3 కోట్ల రుణాలను లకపతి దీదీ ద్వారా అందించాలని లక్ష్యంగా నిర్ణయించారని, 231 మందికి రుణాలు అందిస్తామన్నారు. తీసుకున్న రుణాల ద్వారా వ్యాపారాలు చేసి లక్షాధికారులవ్వాలన్నారు. అనంతరం ముందుగా ఐదుగుర్ని ఎంపిక చేసి ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు బేరా వేణమ్మ, పల్లి శ్రీనివాసరెడ్డి, పాలచర్ల శివప్రసాద్‌చౌదరి, జొన్నల పవన్‌కుమార్, నూతంగి శ్రీను, వీవోలు పాల్గొన్నారు.

సీతానగరం: సీతానగరంలోని స్త్రీశక్తి భవన్‌లో మహిళా సమాఖ్య మండలాధ్యక్షురాలు కస్తూరి ఆధ్వర్యంలో ఏపీఎం మహాలక్ష్మి పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు. 26 స్వయం సహాయక సంఘాల గ్రూపుల్లోని 265 మంది సభ్యులకు రూ3.20 కోట్ల రుణాలను చెక్కుల ద్వారా అందించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ ఈ రుణాలు వ్యవసాయం, వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టి జీవనోపాధిని మెరుగుపరచుకొని సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో అందించామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయుకులు, కార్యకర్తలు వీరమహిళలు పాల్గొన్నారు.

పురుషులతో సమానంగా మహిళలు రాణించాలి



ఊలపల్లిలో కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

- ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి
- ఊలపల్లిలో 50 మందికి కుట్టు మిషన్లు పంపిణీ

బిక్కవోలు, ఆగస్టు 25: పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. ఊలపల్లిలో ఆదివారం కోల్ ఇండియా, రోటరీ క్లబ్ సహకారంతో స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 మంది మహిళలకు అధునాతన కుట్టుమిషన్లను ఎస్‌ఏఎఫ్ సీఈవో కోట్ల శివశంకరరావుతో కలసి ఆయన పంపిణీ చేశారు. అలాగే స్థానిక ఉన్నత పాఠశాలలో స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టెమ్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుతున్న కాలాన్ని బట్టి కొత్త డిజైన్లతో దుస్తులు కుట్టాలన్నారు. శివశంకరరావు తన స్వగ్రామానికి చేస్తున్న సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. శివశంకరరావు మాట్లాడుతూ మహిళలు రూ.15 లక్షల విలువైన ఈ మిషన్ల తోపాటు రోటరీ క్లబ్ వారిచ్చే 14 రోజుల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే పాఠశాలలోని రూ.2 లక్షల విలువైన స్టెమ్ ల్యాబ్‌లో సైన్సు, లెక్కలు, సోషల్‌కు సంబంధించిన అన్ని పరికరాలు వుంటాయని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను, సీఈ వోను గ్రామస్థుల తరపున టీడీపీ నాయకుడు తొండాపు సురేష్‌కుమార్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. కార్యక్రమాల్లో పెద్దాపురం-సామర్లకోట రోటరీ క్లబ్ పూర్వ గవర్నర్ డీవీఆర్ పోషా, చైర్మన్ ఆర్.సుబ్బారావు, సర్పంచ్ బండారు రమ్య, ఎంపీటీసీ శివ, కూటమి నాయకులు ఇందల వీరబాబు, రెడ్డి శ్రీను, దేవానందరెడ్డి, పడాల వెంకటరామారెడ్డి, జొన్నల పవన్‌కుమార్, గేదెల సత్యనారాయణ, బోను సూర్యకుమార్, హెచ్‌ఎం కొవ్వూరి అమ్మిరెడ్డి పాల్గొన్నారు.

హీరో రవితేజ కోలుకోవాలని పూజలు

రాజమహేంద్రవరం కల్చరల్, ఆగస్టు 25: షూటింగ్‌లో జరిగిన ప్రమాదంలో గాయప డిన హీరో రవితేజ త్వరగా కోలుకోవా లని రాజమహేంద్రవరం సిటీ రవితేజ ఫ్యాన్స్ పూ జలు చేశారు. స్థానిక ఆర్ట్స్ కాలేజి ఎదురుగా గల ఆంజనేయ స్వామి ఆలయంలో అభిమాన సంఘ అధ్యక్షుడు డాన్ శీను ఆధ్వర్యంలో రవితేజ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. రవితేజకి జరిగిన చిన్న ప్రమాదాన్ని సోషల్ మీడియాలో ఇక కోలుకోలేరంటూ వచ్చిన వార్తలను ఖండిస్తున్నామన్నారు. ప్రమాదం అనంతరం ఒక సాధారణ సర్జరీతో కోలుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రభాస్ ఫాన్స్ సిటీ ప్రెసిడెంట్ వై.దేవీప్రసాద్, మెగా అభిమాని గుణ్ణం శ్యాంసుందర్, తనూజ్, గోపీచంద్, శ్యామ్, చందు పాల్గొన్నారు.



కోడి పందాల స్థావరంపై దాడి

కొవ్వూరు, ఆగస్టు 25: కోడి పందాల స్థావరంపై దాడిచేసి ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు హెడ్‌కానిస్టేబుల్ ఎం.సునోద్‌కుమార్ తెలిపారు. కొవ్వూరు మండలం వాడపల్లి వినాయకుడి గుడి సమీపంలో గోదావరి ఒడ్డున ఆదివారం కోడి పందాలు నిర్వహిస్తున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో దాడిచేశామన్నారు. దాడిలో రూ.500 నగదు, ఒక కోడిపుంజు, ఒక కత్తి స్వాధీనం చేసుకుని, వాడపల్లికి చెందిన ఆవాల కొండయ్య, కొమ్ము సత్యనారాయణ, ధవళేశ్వరం గ్రామానికి చెందిన సాధల సాయి, తమ్మిశెట్టి శ్రీను, గుంజు సత్తిబాబులను అరెస్టుచేసి కేసు నమోదు చేశామన్నారు.

విద్యుదాఘాతంతో చూలిగేదె మృతి

గోపాలపురం, ఆగస్టు 25: మండలంలోని దొండపూడిలో విద్యుదాఘాతంతో చూలిగేదె మృతి చెందింది. పాడిరైతు రుద్రం త్రిమూర్తులు వివరాల ప్రకారం.. తాను గేదెలను మేపుకుంటూ పాలను అమ్ముకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నానని, ఆదివారం ఉదయం 9గంటలకు హెవీ విద్యుత్‌లైన్ తెగి గేదెపై పడడంతో తన చూలిగేదె మృతి చెందిందన్నారు. గేదె విలువ సుమారు రూ.లక్ష వరకు ఉంటుందని, నష్టపరిహారం ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

విద్యార్థినికి 'మానవత' ఆర్థిక సాయం

తాళ్లపూడి, ఆగస్టు 25: చదువుకునేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థినికి మానవత సంస్థ ద్వారా ఆర్థికసాయం అందించినట్టు సంస్థ మండలాధ్యక్షుడు అంకెం సురేష్ తెలిపారు. మండలంలోని పెద్దేవం గ్రామానికి చెందిన సిరిపల్లి భారతి డిగ్రీ రెండో సంవత్సరం చదువుతోంది. కళాశాలకు ఫీజులు చెల్లించేందుకు ఇబ్బందులు పడుతుతుండడంతో రూ.15 వేల చెక్కును వేగేశ్వరపురంలో ఆదివారం నిర్వహించిన సంస్థ నెలవారీ సమావేశంలో అందించి నట్టు చెప్పారు. కార్యక్రమంలో జోడాల వెంకటేశ్వరరావు, సనపల రాజశేఖర్, అప్పన హనుమంతరావు, గెడ్డం సాయిబాబా, వి.చంద్రయ్య, పెమ్మాడి దుర్గాప్రసాదు, గంధం మునేశ్వరరావు పాల్గొన్నారు.

లెప్రసీ వ్యాధిపై అవగాహన సదస్సు

రాజమహేంద్రవరం కల్చరల్, ఆగస్టు 25: కుష్టు అంటువ్యాధి కాదని డాక్టర్ రంగనాథ్ అన్నారు. పిడింగొయ్యి గ్రామంలో బ్రైటర్ ఫీచర్ డెవలప్‌మెంట్ ట్రస్టు రీచ్‌మి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఆదివారం కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు జరిగింది. సదస్సు అనంతరం తెల్లమేకల సూర్యకృష్ణమణి దంపతులను సత్కరించారు. కార్యక్ర మంలో డాక్టర్ గంధం వెంకటరత్నం, ఆర్.ఈశ్వర్, తోట వెంకటేశ్వరరావు, కౌలూరి పాపారావు, వీరమల్లు నాగరాజు, విత్తనాల శేఖర్‌బాబు, బాబ్జీ, వినీల పాల్గొన్నారు.

బీపీ మండల్ జయంతి

రాజమహేంద్రవరం కల్చరల్ ఆగస్టు 25: బీపీ మండల్ జయంతి సందర్భంగా ఆనం కళాకేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ మేరకు బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు బీసీ,ఎస్సీ,ఎస్టీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో అనసూరి ఆదినారాయణ, గుబ్బల రాంబాబు, మార్గాని చంటిబాబు, రేలంగి శేఖర్, గొల్ల సుబ్బారాయుడు, వి.రాఘవేంద్రయాదవ్, కేశవ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీనివాస కల్యాణోత్సవం

అనపర్తి, ఆగస్టు 25: మండలంలోని కుతుకులూరులో రాజమహేంద్రవరానికి చెందిన అమ్మఒడి సేవా తరంగిణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 108 ఉచిత శ్రీనివాస కళ్యాణ మహాయజ్ఞ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం రాత్రి నిర్వహించిన శ్రీనివాస కళ్యాణం వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు విశిష్ట అతిథులుగా విచ్చేసి కల్యాణోత్సవాన్ని తిలకించారు. గ్రామానికి చెందిన వ్యాపారవేత్త పులగం తిరుమలరెడ్డి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ గొల్లు హేమతులసి సురేష్ దంపతులతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సంస్కృతి నూతన కార్యవర్గం

రాజమహేంద్రవరం కల్చరల్, ఆగస్టు 25: రాజమహేంద్రవరం లయన్స్ క్లబ్ సంస్కృతి నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. స్థానిక గోదావరి లయన్స్ మల్టీ సర్వీస్ అసోసియేషన్ హాల్లో ఆది వారం జరిగిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడిగా రమేష్‌కుమార్, కార్యదర్శిగా శివరామకృష్ణ, కోశాధికారిగా నిప్పన్ మూర్తి, పలువురు సభ్యులు ఎన్నికయ్యారు.

సినిమా గైడ్

కొవ్వూరు	
యువరాజ్‌మాల్ వై.స్ర్కీన్1	మిస్టర్ బచ్చన్
వై.స్ర్కీన్2	తంగలన్
దేవిశ్రీ(గాయత్రి)	డబుల్ ఇస్మార్ట్
అనన్య	ఆయ్
నిడదవోలు	
వీ మ్యాక్స్	మిస్టర్ బచ్చన్
రాధాకృష్ణ	ఆయ్, తంగలన్
శ్రీగణపతి	డబుల్ ఇస్మార్ట్
దేవరపల్లి	
శ్రీరామ్‌నాథ్ సినీ మ్యాక్స్	మిస్టర్ బచ్చన్
త్రినాథ్ సినీ మ్యాక్స్	డబుల్ ఇస్మార్ట్